




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

మంగళవారం 30-12-2025 పేజీలు : 20




3వ పేజీలో

- పులిహోర ప్రసాదంలో నత్త
- నిలదీసి అడిగిన భక్తుల్లు
- సమాధానం చెప్పకుండా దాటవేసిన ఆలయ అధికారులు
- విషయాన్ని సోషల్ మీడియా లో పెట్టిన భక్తులు

# అప్పన్న కొండపై అపచారం..?

## నేడు ముక్కోటి ఏకాదశి మహోత్సవం..



2వ పేజీలో

## పోర్ట్ కు డిప్యూటీ చైర్ పర్సన్ గా రోష్ని అపరాంజి



విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్: రోష్ని అపరాంజి కోరాటి, ఐఏఎస్ (2011) విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్ పర్సన్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

(తరువాయి 3వ పేజీలో)

# బూడిదైన భోగీలు

## టాటా-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైలులో భారీ అగ్ని ప్రమాదం

- రెండు భోగీలు పూర్తిగా దగ్ధం
- ప్రమాదంలో సజీవ దహనమైన వృద్ధుడు
- ఓ వ్యక్తి చైన్ లాగడంతో ఆగిన రైలు
- ఎలమంచిలి రైల్వేస్టేషన్ లో ఆగిన రైలు
- అప్రమత్తమైన రైల్వే అధికారులు



2వ పేజీలో

# మహా గ్రేటర్



- 10 జోన్లుగా జీవీఎంసీ పునర్వ్యవస్థీకరణ
- జనవరి 1 నుండి అన్ని జోనల్ కార్యాలయాల్లో కార్యకలాపాలు ప్రారంభం

(వార్త 6వ పేజీలో)

# వెలంపేట లో మంత్రి నారాయణ పర్యటన



2వ పేజీలో

- మురికివాడ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తా
- మంత్రికి సమస్యలు వివరించిన మేయర్,కమిషనర్

# టాటా - ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైలులో అగ్నిప్రమాదం

- ➢ మంటలను అదుపులోకి తీసుకొచ్చిన ఫైర్ సిబ్బంది
- ➢ చనిపోయిన వ్యక్తికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా
- ➢ ప్రమాద ఘటనపై దర్యాప్తు

(అనకాపల్లి : ప్రత్యేక ప్రతినిధి)

అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. యలమంచిలి రైల్వే స్టేషన్లో ఈ ప్రమాద ఘటన జరిగింది. టాటా - ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైలు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో రెండు భోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఓ వృద్ధుడు సజీవ దహనమయ్యాడు. అధికారులు అప్రమత్తమై ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించారు. ఈ ప్రమాదం నుంచి మిగతా అందరు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, రైల్వే అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎర్నాకులం ఎక్స్ ప్రెస్ రైలులో యలమంచిలి రైల్వేస్టేషన్ సమీపంలో మంటలు వ్యాప్తికి రెండు ఏసీ బోగిలు అగ్నికి అహుతయ్యాయి. టాటా నగర్ నుంచి ఎర్నాకులం వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలు(18189)లో సోమవారం తెల్లవారుజామున సుమారు ఒంటిగంట సమయంలో ట్రైన్ బి1, ఎం2 భోగిలలో మంటలు వ్యాపించాయి. ఎలర్ట్ అయిన ప్రయాణికులు చైన్ లాగారు. అలాగే పొగలు రావడం గమనించిన లోకో పైలెట్, గార్డ్ యలమంచిలి రైల్వే స్టేషన్లో రైలును నిలిపి వేశారు. రైలులోని రెండు బోగిలు బి1 లో 76మంది, ఎం2 లో 82మంది మొత్తం ప్రయాణికులు అందరు క్షేమంగా దిగగా, బి1లో ప్రయాణిస్తున్న విజయవాడ కి చెందిన సుందర్ చంద్రశేఖర్ రైలు దిగలేక బోగిలో ఉండిపోయి మంటల్లో కాలిపోయి మరణించారు. మ ృతుని కుమార్తె వచ్చి చంద్రశేఖర్ ను గుర్తించడం జరిగింది. ఆయన మ ృతదేహంను యలమంచిలి మార్చురికి తరలించడం జరిగింది మ ృతిని కుటుంబానికి ఐదు లక్షలు రూపాయలు పరిహారం అధికారులు తెలిపారు. మంటలో అగ్నికి అహుతి అవుతున్న రైలు బోగిలను లోకోపైలెట్ లు కష్టపడి రైలు నుంచి విడదీసి రైలును దూరం చేశారు. మండుతున్న రైలు బోగిలను యలమంచిలి, నక్కపల్లి, అనకాపల్లి నుంచి నాలుగు అగ్నిమపాక వాహనాలు వచ్చి సుమారు 4గంటలు కష్టపడి మంటలు అదుపులకి తీసుకొని వచ్చారు. అనంతరం సుమారు 5.30 గంటలు సమయంలో బి1, ఎం2 బోగిలను వాటిలో ప్రయాణికులును అక్కడే వదిలేసి రైలు బయలుదేరి వెళ్ళింది. ఆ కాలిన బోగిలను యలమంచిలి రైల్వే యార్డ్ కి తరలించారు. బి1, ఎం2 బోగిలలోని ప్రయాణికులును బస్సులలో సామర్లకోట వరకు తరలించి, అక్కడ ఎర్నాకులం ఎక్స్ ప్రెస్ కు రెండు అదనపు బోగిలను అమర్చి ప్రయాణికులును వారి గమ్యస్థానాలకు చేర్చే ఏర్పాట్లు చేశారు.

### మృతి చెందిన వ్యక్తికి ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటన..

ఈ ప్రమాదం మ ృతి చెందిన సుందర్ చంద్రశేఖర్ కు ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అధికారులు ప్రకటించడం జరిగింది. ఈ వేదికగా రైల్వే డీఆర్ఎం మోహిత్ సోనాకీయా మాట్లాడుతూ ఘటనపై రైల్వే సిబ్బంది, ఫైర్ బ్రిగేడ్ ల సహాయంతో మంటలు అదుపులోకి తెచ్చినప్పటికీ.. రెండు బోగీలు పూర్తిగా కాలిపోయాయన్నారు. ప్రయాణికులను ఉన్నంతలో సురక్షితంగా బయటకు తీసుకొచ్చారని చెప్పారు. కేంద్ర ఎఫ్ ఎస్ ఎల్ బ ృందాలు ఆధారాలను సేకరిస్తున్నాయని తెలిపారు. మొత్తం విపత్తు స్థానాన్ని పరిశీలించి, సీసీ కెమెరా ఫుటేజ్, శక్తి పరమైన సంబంధించిన డాటాను పరిశీలిస్తూ పూర్తి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

### టోల్ ఫ్రీ నెంబర్ 139 కు ఫోన్ చేయాలి..

ప్రయాణకుల సంబంధికులు ఆందోళన చెందవద్దని, సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 139 కు ఫోన్ చేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. టాటా నగర్ నుంచి ఎర్నాకులం వెళ్తున్న ఎర్నాకులం ఎక్స్ప్రెస్ రైలు లో సోమవారం తెల్లవారుజామున అనకాపల్లి జిల్లా ఎలమంచిలి స్టేషన్ వద్ద అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాన్ని గుర్తించిన ఒక వ్యక్తి చైన్ లాగడంతో ఎలమంచిలి స్టేషన్లో రైలు ఆగిందన్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలియజేశారు. రెండు క్లూస్ టీం బ ృందాలను నియమించినట్లు తెలిపారు. ఒక కోచ్ లో 82 మంది, మరొక కోచ్ లో 76 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారన్నారన్నారు. బి1బోగిలో ప్రయాణిస్తున్న చంద్రశేఖర్ సుందరం అనే వ్యక్తి మరణించినట్లు గుర్తించామని, మిగిలిన ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని ఆయన తెలిపారు. మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, వారు సంఘటన స్థలానికి చేరుకున్నారని తెలిపారు. రెండు భోగిలను వేరుచేసిన అనంతరం ట్రైన్ బయలుదేరడం జరిగిందని, మిగిలిన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.





### సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు..

ఈ ప్రమాద ఘటనను రైల్వే డివిజన్ స్థాయి అధికారులు, రైల్వే డిఐజి బి సత్య ఏసు బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ క ృష?న్, ఎస్పి తుహిన్ సిన్హా, ఆర్డిఓ కెఎస్ అయేషా, యలమంచిలి తహసిల్దార్ వరహాలరావు యలమంచిలి సిఐ ధనుజయరావు, ఎస్ఐ సావిత్రి పాల్గొన్నారు.

# వెలంపేట లో మంత్రి నారాయణ పర్యటన

**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే అత్యధికంగా మురికివాడ ప్రాంతాలు కలిగి ఉన్న విశాఖ నగరంలో నిర్వాసితులకు తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని దీనికి సంబంధించి ప్రత్యేక యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ తెలిపారు. విశాఖ పర్యటనలో భాగంగా సోమవారం దక్షిణ నియోజకవర్గంలోని వెలంపేట లక్ష్మీ నగర్ మురికివాడ ప్రాంతంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు , డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు,దక్షిణఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కమిషనర్ కేతన్ గార్గ్, వి ఎం ఆర్ డి ఎ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, స్థానిక కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ,ఇతర అధికారులతో తో కలిసి పర్యటించారు. ఈ వేదికగా స్థానిక ప్రజల నుంచి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే మేయర్, ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్, జీవీఎంసీ కమిషనర్ మంత్రికి ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన అంశాలపై వివరించారు. 50 ఏళ్లుగా ఇదే ప్రాంతంలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నామని తమకు తక్షణమే ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు మంత్రిని కోరారు. వర్షాకాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని , 177 కుటుంబాలకు ఇళ్లను నిర్మించి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి నివాసితులు విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగానే మంత్రి నారాయణ ఆయా నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి స్వయంగా వారు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. అయితే ఆరు చదరపు అడుగుల స్థలంలో జీవనం సాగించడం బాధాకరమని వారికి ఇళ్లను నిర్మించే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వెలంపేట మురికివాడ ప్రాంతాన్ని స్పెషల్ ప్రాజెక్టుగా తీసుకొని పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఇదే విషయాన్ని, వాస్తవ పరిస్థితులను సీఎం చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలోనే సాధ్యమైనంత మేర ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రజా ప్రతినిధులకు ,స్థానిక ప్రజలకు మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చాలాకాలంగా వెలంపేట మురికివాడ ప్రాంత సమస్య అలాగే ఉందని ,రాష్ట్ర ప్రభుత్వం ఈ మురికివాడ ప్రాంత అభివ ృద్ధిపై ద ృష్టి సాధించడం అభినందనీయమన్నారు. లక్ష్మీ నగర్ లేఔట్ తో పాటు మరో ఐదు ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని, ఆయా సమస్యలు పరిష్కరిస్తే విశాఖ దక్షిణ నియోజకవర్గం రాష్ట్రంలోని మోడల్ నియోజకవర్గంగా అభివ ృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే ఈ మురికివాడ ప్రాంతాలకు సంబంధించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశామని, కేవలం గ ృహాలు సమస్య మాత్రమే పెండింగ్లో ఉందన్నారు. పూర? మార్కెట్ సమస్యను కూడా పూర్తిగా పరిష్కరిస్తే దక్షిణ నియోజకవర్గం రూపురేఖలు పూర్తిస్థాయిలో మారిపోతాయని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ఈ సందరరేగానే నగర మేయర్ పీలా శ్రీనివాసరావు దక్షిణ నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ద ృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి ,పి.ఎం సత్యవేణి, ప్రధాన ఇంజనీర్ పీ.వీ. సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, పర్యవేక్షిక ఇంజనీరు పల్లమరాజు ,రాయల్ బాబు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు ,ఏపీడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.





## నేడు ముక్కోటి ఏకాదశి మహోత్సవం..

**– నేడు ఉత్తర దర్శనం కోసం ఆలయాలు సర్వం సిద్ధం**

**– అన్ని ఏర్పాట్లు చేసిన జీవీఎంసీ,పోలీసు,దేవాదాయ ధర్మాదాయ శాఖా**

**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ నగరం భక్తి శ్రద్ధలతో పరవశించింది. నగరంలోని ప్రముఖ ఆలయాలైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, ఇస్కాన్, ఋషికొండ, ప్రధాన ఆలయాలతో సహా పలు దేవాలయాల్లో వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాలలో ఉదయం 5.30 గంటల నుంచే ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శన అనుమతి కల్పిస్తున్నారు. వైకుంఠ దర్శనం కోసం అర్ధరాత్రి నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి వసతి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇక నగరంలో రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను వివిధ ప్రాంతాల నుంచి సింహాచలం, ఇస్కాన్ ఆలయాలకు నడిపిస్తోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ జీవీఎంసీ సిబ్బంది ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచే కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా, భద్రత పరంగా అదనపు పోలీసు బలగాలను మోహరించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇస్కాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. పుష్పాభిషేకం, విశేష కీర్తనాలు, ప్రవచన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు వైకుంఠ దర్శనం చేసుకోవడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నగరమంతా భక్తి వాతావరణం నెలకొనగా, అన్ని శాఖల సమన్వయంతో అధికారులు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు సహకరించాలని, శాంతియుతంగా దర్శనం చేసుకోవాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.



## పన్నులను వడ్డీ లేకుండా ఈ 31 లోగా చెల్లించండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** 2025-26 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి, రెండవ అర్ధ సంవత్సరం అక్టోబర్ ఒకటి నుండి వచ్చే ఏడాది మార్చి 31 వరకు గల కాలమునకు, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించ వలసిన ఆస్తి పన్ను (ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలము పన్ను) వడ్డీ లేకుండా చెల్లించెందుకు ఈ నెల 31తో గడువు ముగియుచున్నందున ఆస్తి ,కాళీ స్థలాల పన్నుదారులు గృహ యజమానులు డిసెంబర్ 31 లోగా చెల్లించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా సోమవారం తెలియజేశారు. నగర పరిధిలోని ఆస్తి పన్ను యజమానులు అందరూ, నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్ను బకాయిలు గడువు లోగా చెల్లించి వడ్డీ చెల్లింపు నుండి నివారణ పొందవలసినదిగా ఆయన కోరారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్ను మరియు ఖాళీస్థలముల పన్ను సులభతరంగా చెల్లింపు చేయుటకు, ప్రజల సౌకర్యార్థం జి.వి.యం.సి. వెబ్ పోర్టల్ నందు ఆస్తిపన్ను చెల్లింపు చేయుటకు క్రెడిట్ / డెబిట్ కార్డులు / నెట్ బ్యాంకింగ్ / యు.పి.ఐ లేదా యు.పి.ఐ. క్యూఆర్. కోడ్ (భారత్ పే, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటియం మరియు క్రెడ్ పే) మొదలగు చెల్లింపు మాధ్యమాల ద్వారా ఆస్తిపన్ను చెల్లింపుచేయు సదుపాయం కల్పించబడిన దన్నారు. కావున నగర పరిధిలోని గృహ యజమానులు / ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ సౌలభ్యమును వినియోగించుకొని, ఈ నెల 31లోగా ఆస్తిపన్ను (ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలము పన్ను) చెల్లించి, 2025-26 సం.రం. 2వ అర్ధ సంవత్సరం ఆస్తిపన్ను పై వడ్డీ చెల్లింపు నుండి నివారణ పొందవలసినదిగా మరియు నగర అభివృద్ధిలో భాగస్వాములు కావలసినదిగా కమిషనర్ కోరారు.

## గంటాకు

### తీర్థప్రసాదాలు అందించిన కాకర వెంకటరమణ



**ఆనందపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వెల్లంకి గ్రామానికి చెందిన టీడీపి మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కాకర వెంకటరమణ షిర్డీ పుణ్యక్షేత్రానికి వెళ్లి వచ్చిన సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలుసుకొని తీర్థప్రసాదాలు అందజేశారు. పార్టీ సుభిక్షంగా ఉండాలని, అలాగే తమ ప్రియతమ నేత గంటా శ్రీనివాసరావు తో పాటు అతని కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గ ప్రజలు కూడా సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ షిర్డీ సాయిబాబాను వేడుకున్నట్లు కాకర వెంకటరమణ తెలిపారు.

## వెంకటేశ్వర రూపంలో దర్శనం ఇవ్వనున్న 'బాబా'



**ఆరిలోవ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో బాబా సాయి వెంకటేశ్వర రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఇందుకోసం బాబా విగ్రహం వెనక శ్రీ వెంకటరమణమూర్తి రూపాన్ని పోలే భారీ కట్ అవుట్ తో పాటు విశేషాలంకరణ కార్యక్రమాలు సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 6 గంటలకు ఆలయ ఉత్తర సింహద్వారం గుండా మహిళల కలశాలతో నీటిని ఆలయంలో తీసుకువెళ్లి బాబా వారికి అభిషేకం చేస్తారు. చినగదిలి పరిసర ప్రాంత ప్రజలందరూ సాయి వెంకటేశ్వర రూపాన్ని దర్శించుకుని ఆశీస్సులు పొందవలసిందిగా కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు ఒక ప్రకటనలో కోరారు.

# జివిఎంసి "పీజీఆర్ఎస్ లో 100 వినతులు

**- జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 100 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 100 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 06, మధురవాడ జోన్ కు 16, ఈస్ట్ జోన్ కు 15, వెస్ట్ జోన్ కు 07, నార్త్ జోనుకు 06, సౌత్ జోన్ కు 12, పెందుర్తి జోన్ కు 07, అగనంపూడి జోన్ కు 02, గాజువాక జోన్ కు 07, అనకాపల్లి జోన్ కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 21 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %c% అకౌంట్సు విభాగమునకు 14, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 43, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 05 కలిపి మొత్తంగా 100 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిరీ?త సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిరీ?త సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బివి రమణ ,స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, సిపి, డిసిపి లు, ఏసిపి లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు,బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్ట్ కు, డిప్యూటీ చైర్ పర్సన్ గా మహిళా ఐఏఎస్ అధికారి



**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** రోష్ని అపరాంజి కోరాటి, ఐఏఎస్ (2011) విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్ పర్సన్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం పోర్ట్ లో ఈ పదవిని చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ అధికారిణిగా ఆమె చరిత్ర సృష్టించారు. అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన శ్రీమతి రోష్ని అపరాంజి కోరాటి విశాఖపట్నానికి చెందినవారు. ఆమె తన విద్యాభ్యాసమంతా విశాఖపట్నంలోనే పూర్తి చేశారు. ఆమె తండ్రి విశాఖపట్నం పోర్ట్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు. తండ్రి సేవలు అందించిన సంస్థకు ఆమె డిప్యూటీ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించడం అత్యంత గర్వకారణం. ఏప్రిల్ 3,1984న జన్మించిన రోష్ని, ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం మాస్ కమ్యూనికేషన్‌లో మాస్టర్స్ డిగ్రీలో గోల్డ్ మెడలిస్ట్. జిల్లా, రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిల్లో విస్తృత పరిపాలనా అనుభవం కలిగిన ఆమె, అస్సాంలో జోర్హాట్ జిల్లాకు అదనపు ఉప కమిషనర్‌గా, అనంతరం అదే జిల్లాకు కలెక్టర్ మరియు జిల్లా మజిస్ట్రేట్‌గా సేవలందించారు. ధేమాజీ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మజిస్ట్రేట్‌గా పనిచేసి గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధిత శాఖలలో తనదైన ముద్ర వేశారు. అదేవిధంగా అస్సాం ప్రభుత్వంలో ప్రాథమిక విద్యాశాఖ కార్యదర్శిగా, సర్వ శిక్షా అభియాన్ మిషన్ డైరెక్టర్‌గా సేవలందించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శిగా, అరియన్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు.విశాఖపట్నం పోర్ట్ అథారిటీకి నియామకానికి ముందు, కేంద్ర డిప్యూటేషన్‌లో విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ లో జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా పనిచేశారు. 2018లో ప్రజాపరిపాలనలో విశిష్ట సేవలకు గాను ప్రధాని అవార్డు సహా అనేక పురస్కారాలు పొందిన ఆమె, సమర్థవంతమైన ప్రజాసేవకురాలిగా విశేషంగా గుర్తింపు పొందారు.

# అప్పన్న కొండ పై అపచారం...

**➪ రాష్ట్ర వ్యాప్తంగా హల్చల్ ➪ వీడియో బయటకు రావడంతో మీడియా లో గందరగోళం**

**➪ క్షుణ్ణంగా పరిశీలించాలని భక్తులు డిమాండ్**

**(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)**



సింహాచలం క్షేత్రంలో అపచారం చోటుచేసుకుంది.ఎన్నడూ లేని విధంగా స్వామివారి ప్రసాదం పై భక్తులు ఆరోపణలు గుప్పిస్తున్నారు.ప్రసాదం కౌంటర్ లో తాము తీసుకున్న ప్రసాదంలో నత్త వచ్చిందంటూ ఓ జంట ఆలయ ప్రాంగణంలో హడావిడి చేశారు.ఇందుకు సంబంధించిన వీడియోను కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ప్రసాదం కౌంటర్ దగ్గరికి వెళ్లి నిలదీసి అడగగా అక్కడ సరైన సమాధానం చెప్పకుండా నత్త వచ్చిన ప్రసాదాన్ని తిరిగి తీసుకొని మరోసారి ప్రసాదం ఆ జంటకు తిరిగి ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం ఆ దంపతులు ఈ ప్రసాదం పై చేసిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.ఇది పూర్తిగా ఆలయ సిబ్బంది నిర్లక్ష్యమే అంటూ భక్తులు మండిపడుతున్నారు.ఇప్పటికే సింహాచల దేవస్థానం వివాదాల చుట్టూ కొట్టుమిట్టాడుతుండగా ఇప్పుడు ప్రసాదం పేరుతో చెడ్డపేరు మూటగట్టుకుంది.నేరుగా ఆ భక్తులు నత్త వచ్చిన పులిహోరాన్ని ఫోటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో పెడుతూ దీనిపై వారు స్పందిస్తూ ఒక వీడియో చేయడం జరిగింది.ఈ వీడియో వాట్సప్ గ్రూపులలో కూడా చక్కర్లు కొడుతుంది.ఇది వాస్తవమో కాదో అనేది ఆలయ అధికారులే తెలియజేయాల్సి ఉంది.గత వైసిపి ప్రభుత్వం లో కూడా సింహాచలం దేవస్థానం లో వివాదాలు చోటుచేసుకున్నాయి.నేడు కూటమి సర్కార్లు కూడా అవే వివాదాలు కొనసాగుతున్నాయి.నియమ నిష్టలతో ప్రసాదాన్ని తయారు చేసే వాళ్లు సరిగా చూసుకోకుండా ప్రసాదం తయారు చేసి భక్తులకు ఇస్తూ ఉండటంపై విమర్శలు వచ్చి పడుతున్నాయి.నేరుగా భక్తులు తమ పులిహోరలో వచ్చిన నత్తను చూపిస్తూ వీడియో చేసి అధికారులకు కూడా పంపించడం జరిగింది.ఇలా వ్యవహరిస్తే ఇక ఆలయా ప్రతిష్ట మంట గలిసి పోతుంది అంటూ ఆ భక్తులు తెలియజేస్తున్నారు.దీనిపై అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనపై విచారణ చేయాలి..అప్పన్న స్వామి వారి ప్రసాదంలో నత్త రావడం పై భక్తులు ఆందోళన చెందిన నేపథ్యంలో ఈ ఘటన పై సమగ్రమైన దర్యాప్తు చేయాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఆలయ సిబ్బంది వ్యవహార శైలి పై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్న నేపథ్యంలో తాజాగా ఈ ఘటన భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందంటూ మండిపడుతున్నారు. ఆలయ ఈవో తక్షణమే స్పందించి దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.




## దురలవాట్లకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు



**చీపురుపల్లి డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** యువత దుర అలవాట్లకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఎస్పీ ఎస్ రాఘవులు అన్నారు. పట్టణంలో ప్రైవేటు కళాశాలలో డ్రగ్స్ వినియోగం - వాటి ప్రభావం అను అంశంపై నిర్వహించిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి సోమవారం అభినందించి, అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రహదారి భద్రత నియమాలు, మహిళలపై దాడులు, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ జి శంకరరావు, ఎస్ఐఎల్ దామోదరరావు, మానవీయత స్వఛరేద సంస్థ అధ్యక్షుడు, రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ గోవిందరాజులు, కృష్ణమూర్తి, శ్రీను, విద్యార్థులు హాజరయ్యారు.

## గిరిప్రదక్షిణ కార్యక్రమానికి తరలి రావాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 29, మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా రామతీర్థంలో మంగళవారం నిర్వహించనున్న గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి పిలుపునిచ్చారు. గిరిప్రదక్షిణ నిర్వహించి రోడ్ ప్రాంతాన్ని సోమవారం సందర్శించి, ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీతారామ చంద్ర ప్రభువులు కొన్నాళ్ళు పాటు ఈ రామగిరుల్లో నడయాడడంతో రామతీర్థంగా ప్రసిద్ధి పొందిందని, ఈ గిరి చుట్టూ ప్రదక్షిణ చేస్తే మోక్ష మార్గం పొందవచ్చునని చెప్పారు. ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన ఈ గిరి ప్రదక్షిణకు ఏటా భక్తులు సంఖ్య విపరీతంగా పెరుగుతుందని చెప్పారు. రేపు పది వేల మందికి అన్న ప్రసాద వితరణకు ఆలయ అధికారులు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వై.శ్రీనివాసరావు, రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకులు జ్యోతిప్రసాద్, పలువురు స్వామీజీలు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు సిద్ధం




- క్రికెట్, వాలీబాల్, క్విజ్ పోటీలకు పూసపాటిరేగ వేదిక
- నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యంలో..
- కోట్ల రఘు, బాల అప్పలరాజు పర్యవేక్షణలో



**భోగాపురం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలంలో నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు రంగం సిద్ధం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించగా, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు, గోవిందపురం యువనేత బాల అప్పలరాజు ప్రత్యేక పర్యవేక్షణలో జరగనున్నాయి. జనవరి 2 నుండి 13వ తేదీ వరకు క్రికెట్ పోటీలను ఎస్ఎంఎస్ పరిశ్రమ సమీప మైదానంలో పోటీలు చేపట్టనున్నారు. క్రికెట్, వాలీబాల్ పోటీలకు ఇదే వేదిక కాగా క్విజ్ పోటీలను మండల కేంద్రంలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నాలుగు మండలాల నుంచి క్రికెట్, వాలీబాల్ ఆడే టీంలు వారి పేర్లతో పాటు చిరునామాను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. క్విజ్‌లో పాల్గొనే హై స్కూల్ స్థాయి విద్యార్థులువారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. క్రికెట్‌కు సంబంధించి పది ఓవర్లతో మ్యాచులు జరుగుతాయని, ఇందులో విన్నర్‌కు రూ.30వేలు, రన్నర్‌కు రూ.20 వేలు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. క్రీడా పోటీలకు సంబంధించి పేర్లను నమోదు చేసుకోవడానికి ఈ నెంబర్ ను 8096638896 సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, పల్లంట్ల జగదీష్, బాసిదుర్గ, జమరాజు, చనమల్ల వెంకటరమణ, పైల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పక్కనే చెత్త నిల్వలు

- ఆ నిల్వలను ప్రతిరోజు కాల్చడంతో ప్రజలకు తప్పని శ్వాసకోశ సమస్యలు
- చెత్త సంపద కేంద్రాన్ని నిర్మించిన ఫలితం శూన్యం - ఇది పూసపాటిరేగ పంచాయితీ దయనీయ దుస్థితి



**పూసపాటి రేగ, డిసెంబరు 29, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పూసపాటిరేగ పంచాయితీలో చెత్తనివ్వల ప్రక్రియ ప్రజలను భయభ్రాంతులను చేస్తు న్నాయి. ఒకపక్క పంచాయతీ పాలకవర్గం, మరోపక్క అధికార సిబ్బంది మండల కేంద్రమైన పూసపాటిరేగలో స్వఛభారత్ నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప వాస్తవంగా పూసపాటి రాగా పంచాయితీలో పరిసరాల పరిశుభ్రతపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాణిజ్య దుకాణాలతో పాటు కూరగాయ మార్కెట్లతో పాటు చిన్నచిన్న హోటల్లు, పళ్ళ దుకాణాలు విస్తారంగా ఉండడంతో అదే దుకాణాల్లో పాలిథిన్ కవర్లు కూడా విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. వాటి వ్యర్థాలతోపాటు పాలిథిన్ కవర్లు ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతుండటం వలన తన్నులు కొలది ఉన్న ఈ చెత్తను జాతీయ రహదారి పక్కనే విచ్చలవిడిగా విడిచిపెట్టడం వాటిని ప్రతిరోజు కాల్చితుండడంతో వాటి నుంచి వచ్చే పొగను జాతీయ రహదారి నుంచి రాకపోకలు సాగించే వారికి ఆ పొగను పీల్చడం వలన శ్వాసకోశ సమస్యలు ఏర్పడుతున్నాయంటూ వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ జాతీయ రహదారి పక్కనే చెత్త సంపద సృష్టి తయారీ కేంద్రం లక్షలాది రూపాయలు పెట్టి నిర్మించినప్పటికీ వాటిని వినియోగించుకోవడం మరో విశేషంగా మారింది.

ఈ చెత్త సంపద తయారీ కేంద్రంలో కొన్నిసార్లు పశువులు పాకగా వినియోగిస్తుండగా మరికొన్ని సార్లు వాహనాల పార్కింగ్‌గా వినియోగిస్తున్నారు. చెత్త సేకరించిన వ్యర్థాలను ఈ కేంద్రంలో నిల్వ చేసి ఇరువులు తయారు చేయాల్సి ఉన్నప్పటికీ పంచాయితీ మాత్రం ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పంచాయతీ పాలకవర్గం ఇప్పటికైనా చర్యలు తీసుకొని పూసపాటిరేగను పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, సంపద సృష్టి కేంద్రంలో సేకరించిన వ్యర్థాలను ఎరువులుగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీశ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉత్తర ద్వారా దర్శనం




**బొబ్బిలి, డిసెంబర్ 29: మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, స్వామి వారి వీధి, ఉత్తర ద్వార దర్శనం ఉదయం 5:30 గంటలకు ఏర్పాటు చేయబడినదని ఆలయ ధర్మకర్త కౌన్సిలర్ తిరుపతి తెలిపారు. కావున భక్తులు యావన్మంది విచ్చేసి స్వామి వారిని దర్శించి వారి కరుణా కటాక్షాలను పొందగలరని కోరారు. భక్తులకు అన్ని రకాలగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్తలు ఈసందర్భంగా తెలిపారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ



**తెర్లాం, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** స్థానిక వెలుగు సమావేశ భవనంలో అంగనవాడి కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం విజయవంతంగా నిర్వహించారు. బాడంగి ఐసిడి ఎస్. సిడిపిఓ పి.వరహాలమ్మ ఆధ్వర్యంలో బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు చేతుల మీదుగా అంగన్వాడి కార్యకర్తలకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.ఎంసి చైర్మన్ వెంకట్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు అంగన్వాడీల లబ్ధిదారులకు చేరాలని వాటి ద్వారా సేవలు అందించాలని ఇచ్చిన సెల్‌ఫోన్లను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలు పనిచేసేవారు ప్రభుత్వాన్ని నియమ నిబంధన ప్రకారం సమయపాలన పాటించి కేంద్రాలు ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా తె ర్లాం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు టిడిపి మండల అధ్యక్షులు నర్సిపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంగతి తెలిసిందే నని వాటిని అంగనవాడే కేంద్రాలకు వస్తున్న గర్భిణీలకు బాలింతలకు తగిన రీతిలో అందించి ఉత్తమ సేవకులుగా నిలవాలని తమ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బాడంగి ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన సెల్ ఫోన్ ద్వారా మీ సేవలను విస్తృతపరిచి ఏ విధమైన ఫిర్యాదులు లేకుండా కేంద్రాలను నడిపించాలని అందరి చేత మన్ననలు పొందాలని కార్యకర్తల ఆదేశించారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అలాగే ఎంపీడీవో రేగి రాంబాబు ఎంఈఓ జే.త్రినాధ రావు పలు సూచనలు సలహాలు అందించారు. వారితో పాటు స్థానిక సర్పంచ్ బోనె ల రూప ఎంపిటిసి జి ఆనంద్ తెర్లాం నెమలాం పెరుమాలి సెక్టార్ల సూపర్వైజర్లు ఈశ్వరమ్మ అపర్ణ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సాపురం మాజీ సర్పంచ్ మృతి



**రామభద్రపురం, డిసెంబరు 29 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని నర్సాపురం మాజీ సర్పంచ్ జక్కు కూర్మినాయుడు (92) సోమవారం ఉదయం మృతి చెందారు. ఇతను నర్సాపురం గ్రామానికి అయిదుసార్లు సర్పంచ్గానూ, రెండుసార్లు ఆరికతోట పీఏసీఎస్ అధ్యక్షులుగానూ పనిచేశారు. అప్పట్లో ఎంతో నీతినియమాలతో రాజకీయాలు చేసిన వ్యక్తుల్లో కూర్మినాయుడు ఒకరు. రాజకీయాలతో పాటు ఆధ్యాత్మికంగా కూడా కూర్మినాయుడు గ్రామానికి ఎన్నో సేవలు అందించారు. నర్సాపురం గ్రామంలో ఎంతో పురాతనమైన రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ దేవాలయం ఈ ప్రాంతంలోనే ఎంతో పురాతనమైన దేవాలయంగా ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. ఇతని పార్థివ దేహాన్ని ఎంపీపీ చౌక్కావు లక్ష్మణరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు తదితర రాజకీయ నాయకులు సందర్శించి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి



**– జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ : 163 అర్జీలు స్వీకరణ**

**శ్రీకాకుళం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:** అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖల163 అర్జీలు స్వీకరించారు. సోషల్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-61, రెవెన్యూ-37, పంచాయతీ రాజ్-13, ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ - 13, ఎపిఈపీడిసియల్-6, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-5, ఎపి టౌన్షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ 3, సమగ్ర శిక్ష 3, వ్యవసాయ శాఖ 3, గ్రామీణాభివృద్ధి-2 రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ 2, కుటుంబ సంక్షేమం 2, వాటర్ రిసోర్సెస్ ఇఎన్సీ 2, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, ఆర్డబ్ల్యుఎస్, మత్స్య శాఖ, దేవదాయ శాఖ, నైపుణ్యాభివృద్ధి, విద్య, మైన్స్ అండ్ జియాలజి, పోలీసు, ఆర్డబ్ల్యుఎస్, ఎపియస్ ఆర్టీసీ ఒక్కొక్క అర్జీ చొప్పున స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు ఉన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ కు అన్నివిధాలుగా సహకరిస్తాం

**– శాసనసభ్యులు గొండు శంకర్**

**శ్రీకాకుళం, డిసెంబర్ 29, మేజర్న్యూస్:** ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ యూనియన్ 2వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, సోమవారం ఆర్టీసీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ అందరికీ మంచి రోజులు రానున్నాయని, ఏపియస్ఆర్టీసీ (పిటిడి) ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలు ఏమున్నా, నన్ను నేరుగా సంప్రదించాలని, యూనియన్ కు మా పూర్తి, సహాయ సహకారాలందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రతీ ఒక్కరి శ్రేయస్సుకోరుకునే వ్యక్తినని తప్పకుండా ఎటువంటి సమస్యనైనా సత్వరమే పూర్తయ్యేలా చూస్తానని తెలిపారు. అనంతరం విజయనగరం జోనల్ చైర్మన్ దొన్ను దొరతో కలసి రాష్ట్ర, జిల్లా క్యాలండర్ ను ఆవిష్కరించి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.



# రీ సర్వే ప్రక్రియతో ఖచ్చితమైన భూ హక్కు...

**నరసన్నపేట, డిసెంబర్ 29, మేజర్న్యూస్:** నరసన్నపేట మండలం గొట్టిపల్లి గ్రామంలో భూములు రి సర్వే ప్రక్రియను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఖచ్చితమైన భూహక్కుల పత్రాలను నిర్ధారించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గొట్టిపల్లి రెవెన్యూ పరిధిలోని భూముల సర్వే నెంబర్లను కచ్చితంగా నిర్వహించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని, కూటమి ప్రభుత్వం రైతులందరికీ ఉపయోగపడే విధంగా, భూ హక్కులను పరిరక్షించేందుకు భూముల రీ సర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు కూటమి నాయకులు గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవ్వ రవికుమార్, అవ్వ కుమారస్వామి, శిమ్మ లక్ష్మణరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# లే అవుట్ లను పరిశీలించిన అధికారులు

**పలాస, డిసెంబర్ 29, మేజర్న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి 27వ వార్డు లో గల సీతమ్మగుడి వద్ద వేస్తున్న లేఅవుట్ ను పలాస తహసీల్దార్ టి. కళ్యాణ చక్రవర్తి,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు ఇతర అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.సీతమ్మ గుడి ప్రాంతంలో వంశదార కాలువను ఆక్రమించి అనధికారికంగా లే అవుట్ ఏర్పాటు చేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు స్పందించి లే అవుట్ ప్రాంతాన్ని సర్వేయర్లుతో కలిసి పరిశీలించారు.దీనికి సంభందించి వంశదార కాలువ గట్టు కొలతలు తీయగా గట్టులో సెంటు భూమి లే అవుట్ లో కలసినట్లు గుర్తించారు.వంశధార స్థలాన్ని విడిచిపెట్టి లేఅవుట్ వేయాలని మార్కింగ్ ఇవ్వడంతో లే అవుట్ యాజమాని దానికి అంగీకరించారు.అదే విదంగా సీతమ్మ గుడి వద్ద బెంచీలు తొలగించినట్లు వచ్చిన ఆరోపణలపై యాజమానికి అధికారులు నిలదీయగా వారం రోజులులో వాటిని యధాస్థానంలో ఏర్పాటు చేస్తామని యాజమాని అధికారులకు తెలిపారు.ఈ పరిశీలనలో టౌన్,మండల సర్వేయర్లు చలపతిరావు,గిరి,టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






## వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు సులభతర దర్శనం కల్పించాలి

**జిల్లా అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు**

కోటబొమ్మాళి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి వంటి అత్యంత పవిత్రమైన పర్వదినాన్ని పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా అధికారులను ఆదేశించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనాన్ని సాఫీగా, సులభంగా చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా క్యూలైన్ల పకడ్బందీ నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎక్కడా తోపులాటలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, భక్తుల ప్రాణ భద్రతే అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ శాఖలతో పాటు దేవాదాయ శాఖ, మున్సిపల్ అధికారులు సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, భక్తులకు ప్రశాంతమైన, భక్తి భావంతో కూడిన దర్శన అనుభూతి కల్పించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



## గ్రామాలలో అభివృద్ధి పనులు చేయండి

**– ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, డిసెంబర్ 29, మేజర్న్యూస్:** గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శులకు, సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస మండల మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తమ్మినేని శారద ఆధ్వర్యంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పనులు సాగడం లేదని మార్చి 31 లోపు పనులు పూర్తి చేయాలని, చేసిన పనులకు బిల్లులు తెచ్చే బాధ్యత తనదని, పలుచోట్ల పనులపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టకపోవడంతో పనులు సాగకపోవడంతో అభివృద్ధి పనులు నత్త నడకను సాగుతున్నాయని అన్నారు. దీనికి పంచాయతీ కార్యదర్శులు బాధ్యులని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గత ప్రభుత్వం 1800 కోట్లు పంచాయితీ నిధులు నుండి వేరే పనులకు ఉపయోగించడంతో పంచాయతీ నిధులు పక్కదారి పట్టాయని, దీంతో పంచాయతీలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వ హయాంలో 2,300 కోట్లు 2014-19 జరిగిన పనులకు బిల్లులు అప్లోడ్ చేయలేదని, 2026 మార్చి 31 లోపు పనులు పూర్తి చేసి బిల్లులు అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరము పలు శాఖలు తీరుపై సమీక్ష నిర్వహించారు. 2025-26 మండల బడ్జెట్ ను ఆమోదించారు.ఈ సమావేశంలో జడ్పిటిసి బెండి గోవిందరావు, మండల ప్రత్యేక సలహాదారు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, సర్పంచులు నూకరాజు, బొడ్డేపల్లి గౌరీపతి రావు, ఎంపీడీవో సిపాన రామ్మోహన్రావు , ఎంపిటిసి ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహా గ్రేటర్

**- జోనల్ కమిషనర్లు జనవరి 1న జోనల్ కార్యాలయాలు ప్రారంభానికి సిద్ధం చేయాలి**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో 2026 జనవరి 1వ తేదీ నుండి పునర్వ్యవస్థీకరించిన 10 జోనల్ కార్యాలయాలను కార్యచరణ ప్రారంభించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జోనల్ కమిషనర్ లను జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుండి వీడియో కానారేన్స్ ద్వారా సోమవారం ఆదేశించారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న జోనల్ పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని దానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఎనిమిది జోన్లను 10 జోన్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు సంబంధించి జోనల్ కార్యాలయాలు, అధికారులు,సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. 2026 జనవరి 1 వ తేదీ నుండి 10 జోనల్ కార్యాలయాలు పనిచేయాలని అందుకు సంబంధించిన ఫైల్స్, రికార్డులు తారుమారు కాకుండా ఒక క్రమ పద్ధతిలో ఆయా జోన్లకు తీసుకువెళ్లాలన్నారు. ఇకపై సిబ్బంది, అధికారులు ఆయా జోనల్ కార్యాలయాల నుండి విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయా జోనల్ కార్యాలయం పరిధిలో ఉన్న వార్డులు, సచివాలయాలు ప్రజలకు తెలిసే విధంగా సచివాలయాల వారీగా వార్డు కార్యదర్శులు అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్లను, అధికారులను కమిషనర్ ఆదేశించారు.

"" జివిఎంసి క్రొత్త జోన్ల వివరాలు""

**భీమునిపట్నం జోన్ - వార్డులు:** 1, 2, 3, 4 - మొత్తం 4 వార్డులు - 58.884 చ.కి.మీలు, మధురవాడ జోన్ - వార్డులు: 5, 6, 7, 8, 98 - మొత్తం 5 వార్డులు - 95.668 చ.కి.మీ లు, **ఈస్ట్ జోన్ - వార్డులు:** 9, 10, 11, 12, 13, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 28 - మొత్తం 15 వార్డులు - 48.527 చ.కి.మీ లు, **నార్త్ జోన్ - వార్డులు:** 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 55 - మొత్తం 17 వార్డులు - 19.928 చ.కి.మీలు, **సౌత్ జోన్ - వార్డులు:** 27, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 41 - మొత్తం 13 వార్డులు - 9.698 చ.కి.మీలు, **వెస్ట్ జోన్ - వార్డులు:** 40, 52, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 89, 90, 91, 92 - మొత్తం 14 వార్డులు - 72.937 చ.కి.మీలు, **పెందుర్తి జోన్ - వార్డులు:** 88, 93, 94, 95, 96, 97 - మొత్తం 6 వార్డులు - 75.038 చ.కి.మీలు, **గాజువాక జోన్ - వార్డులు:** 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 86, 87 - మొత్తం 15 వార్డులు - 108.115 చ.కి.మీలు, **అగనంపూడి జోన్ - వార్డులు:** 77, 78, 79, 85 - మొత్తం 4 వార్డులు - 102.830 చ.కి.మీలు, అనకాపల్లి జోన్ - వార్డులు: 80, 81, 82, 83, 84 - మొత్తం 5 వార్డులు - 41.079 చ.కి.మీలు గా విభజించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇకపై జీవీఎంసీ కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మౌలిక సదుపాయాలు ,సేవలు ఆయా జోనల్ కార్యాలయాల ద్వారా పొందవచ్చునని తెలిపారు.

## పండగ సీజన్‌లో అరకు - విశాఖపట్నం మధ్య అదనపు రైళ్ళు



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం అరకు మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. విశాఖపట్నం - అరకు విశాఖ పట్నం ప్రత్యేక రైళ్లు (08525/08526) 08525 విశాఖపట్నం-అరకు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30 నుండి జనవరి 18 వరకు విశాఖపట్నం నుండి 08:40 గంటలకు బయలుదేరి, 12:30 గంటలకు అరకు చేరుకుంటుంది.- 08526 అరకు-విశాఖపట్నం స్పెషల్ ఎక్స్‌ప్రెస్. ఈ నెల 30 నుండి జనవరి 18 వరకు అరకు నుండి 14:00 గంటలకు బయలుదేరి, 18:00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

## ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పర్మేశ్వర్ ఫంక్వాల్ విశాఖపట్నంలో వివిధ రైల్వే యూనిట్లను పరిశీలన





**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పర్మేశ్వర్ ఫంక్వాల్ విశాఖపట్నంలో వివిధ రైల్వే యూనిట్లను పరిశీలన అభివ ృద్ధి పనులు, నిర్వహణ వ్యవస్థలు, భద్రతా చర్యలు, ఉత్పాదకత, భవిష్యత్ మౌలిక సదుపాయాల ప్రణాళికలను సమీక్షించారు. పరిశీలనలో భాగంగా ముదసర్లోవలో నిర్మాణంలో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే న్యూ జోనల్ ఆఫీస్ భవనాన్ని పరిశీలించారు. డీజిల్ లోకో షెడ్‌లో సీమెన్స్ లోకోస్ టెక్నికల్ టీమ్‌లతో సమావేశమై, ప్రాజెక్ట్ పనులు భవిష్యత్ ప్రణాళికలను సమీక్షించారు. అనంతరం వడ్లపూడిలోని వాగన్ వర్క్‌షాప్‌లో నిర్వహణ కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు. అమ ృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు వాల్తైర్ డివిజన్ నిర్వహించిన 4వ స్టేట్ క్యాంప్ ర్యాలీ ఆఫ్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ముగింపు ఫంక్షన్‌లో ముఖ్య అతిధిగా పాల్గొని క్యాడెట్లు, అధికారులను ప్రశంసించారు. వివిధ యాక్టివిటీ జోన్‌లు, గేట్ డిస్‌ప్లేలు, ఎక్సిబిషన్ స్టాల్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో రైల్వే అధికారులు పాల్గున్నారు.

## కొత్త సంవత్సర వేడుకలతో హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు

**- సీఐ.వాసు నాయుడు హెచ్చరిక - బహిరంగ జూదం మద్యపానం నిషేధం -**

**మోటార్ సైకిల్ తో శబ్ద కాలుష్యం చేసిన వారిపై కఠిన చర్యలు**



**ఆనందపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హొటల్స్,బార్ అండ్ రెస్టారెంట్, రిసార్ట్స్, యాజమాన్యాన్ని తో సీ.ఐ సిహెచ్ వాసు నాయుడు చర్చించారు. ప్రతి ప్రధాన కూడలిలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు ఏఆర్ సిబ్బంది కూడా ఉంటారన్నారు. అదేవిధంగా మండలంలో ఉన్న ప్రతి గ్రామం కూడా బ్లూ కోర్ట్ వాహనాలతో పాటు ఇతర పోలీసు వాహనాల కూడా ప్రతిక్షణం తనిఖీలు నిర్వహిస్తారన్నారు. కొత్త సంవత్సరంతో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడెక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మండలంలో ఉన్న ప్రజలు న్యూ ఇయర్ వేదికగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలీస్ వారికి ఈ క్రింది నెంబర్ కి 7382296908 ఫోన్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

## జోన్2 కార్యాలయంలో ప్రజా పిర్యాదుల స్వీకరణలో 15 పిర్యాదులు



**మధురవాడ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మధురవాడ జోన్2 కార్యాలయంలో ప్రజా పిర్యాదుల స్వీకరణ పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల స్వీకరణ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జోన్2 కమీషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన నేరుగా ప్రజల నుండి నేరుగా పిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15 పిర్యాదులు వచ్చాయని కార్యక్రమం ముగింపు అనంతరం ఆయన వెల్లడించారు. ఆ పిర్యాదులలో ఇంజనీరింగ్ (ఇ.ఇ.వర్క్స్): 04 టౌన్ ప్లానింగ్ (ప్రణాళికా విభాగం): 03 నీటి సరఫరా విభాగం: 03ఎలక్ట్రికల్ విభాగం: 02 రెవిన్యూ, పబ్లిక్ హెల్త్, సూపరింటెండెంట్ విభాగాలకు ఒక్కొక్కటి (01) చొప్పున పిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందరరేగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ అందిన పిర్యాదులను క్షేత్రస్థాయిలో సమగ్ర విచారించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం, పబ్లిక్ హెల్త్, వాటర్ సప్లై, రెవిన్యూ, యూసీడీ విభాగాల అధికారులు, వార్డు స్పెషల్ అధికారులు మరియు జోనల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ చేపడుతున్న గ్యారెంటేట్ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం



**అనందపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్యారెంటేట్ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా అనందపురం మండలంలో ఎంపీపీ స్ దుక్కవాని పాలెం, జిఎస్ అగ్రహారం నేలతేరు పాఠశాలలను స్టేట్ అబ్జర్వ్ ఎస్సీఈఆర్టీ సందర్శించి విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్ స్థాయిలను పరీక్షించారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా అసిస్టెంట్ ఏ ఎం ఓ లక్ష్మి, సిఆర్ఎం టీచర్స్ జి శివాజీ గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కుమారి వి.భవ్యశ్రీ కి స్కేటింగ్ గోల్డ్ మెడల్

### అభినందనలు తెలిపిన వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రవైద్యకళాశాల లో చదువుతున్న క్రీడాకారిణి కుమారి వి. భవ్యశ్రీ కి స్కేటింగ్ లో గోల్డ్ మెడల్ వచ్చింది. ఇటీవల 63 వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు విశాఖలో డిసెంబర్ 5 నుంచి 15 వరకు జరిగాయి. ఈపోటీల్లో గోల్డ్ మెడల్, తోపాటు బ్రాంజ్ మెడల్ సాదించిన సందరరేగా ఆంధ్రావైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎం సంధ్యాదేవి వైద్యకళాశాల క్రీడాకారిణిని అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ స్పోర్ట్స్ డాక్టర్ ఆర్ సునీల్ కుమార్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ ఎంఎస్ఎన్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.




## ఎర్నాకులం ఎక్స్ప్రెస్ ప్రమాదంపై హోంమంత్రి అనిత ఆరా



**ఎలమంచిలి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఎర్నాకుళం ఎక్స్ ప్రెస్ అగ్నిప్రమాదంపై హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెంటనే స్పందించిఅధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు పై అగ్నిమాపక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు మంత్రి అడిగి తెలుసుకుంటున్నారు. గాయాలు అయిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఒకరు చనిపోవడం బాధాకరమని, మ ృతుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. రైల్ల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అనిత అధికారులను అదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- రెండేళ్ల క్రితం తల్లి..ఇప్పుడు తండ్రి మృతి - అనాధగా మారిన రెండేళ్ళ బాలుడు - విషాదంలో సీతంపేట గ్రామం**



దేవరాపల్లి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ : రెండేళ్ల వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన యశ్వంత్ ను చూసి గ్రామం మొత్తం కన్నీటి పర్యంతమయింది. ఈ బాలుడు పుట్టి తొమ్మిది రోజుల్లోనే తల్లి మరణించింది. తల్లి లేదని తెలియక తండ్రి సంరక్షణలో ఉన్న యశ్వంత్ కు తండ్రి కూడా రోడ్డు ప్రమాదంలో మరణించి దూరమయ్యాడు. ఈ హ ృదయ విదరాకరమైన సంఘటన మండలంలోని సీతంపేట గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన జంజూరు అర్జున్(35) ఆదివారం రాత్రి జమ్మాదేవి పేట వద్ద రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందాడు. ముషిడిపల్లి సమీపంలో ఉన్న ఎం ఎస్ ఎం వైన్ షాప్ ప్రక్కన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పనిచేస్తున్న అర్జున్ తన వంట పని ముగించుకుని ఇంటికి బయలుదేరి వస్తున్న సమయంలో రోడ్డు ప్రక్కన ఉన్న రాయిని ఢీకొట్టడంతో పక్కనే ఉన్న గోతిలో పడి మ ృత్యువాత పడ్డాడు. ఈ ఘటనపై తమ్ముడు జుంజూరు అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి. సత్యనారాయణ తెలిపారు.

# రైలు భోగి దగ్ధంపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం

**: జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** సోమవారం తెల్లవారుజామున రైలు నంబరు 18189 టాటానగర్ నుండి దువ్వాడ మీదుగా ఎర్నాకులం వెళ్లే ఎర్నాకులం ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద సంబంవించిన అగ్నిప్రమాదంలో ప్రయాణికులకు యిబ్బందులు కలగకుండా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టరు విజయ కృష?న్ తెలిపారు. సోమవారం ఉదయం సంఘటన స్థలాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రేక్ వేసినప్పుడు ప్రెజర్ లో తేడాలు వస్తున్నాయని లోకోపైలట్ తెలపడం, మరియు పొగలు రావడం రైల్వే సిబ్బంది గుర్తించి రైలు ఆపుచేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనలో ఎం2, బి1 రెండు బోగీలు మంటలలో కాలిపోయాయని, మంటలు రావడానికి గల కారణాలను రైల్వే ఫోరెన్సిక్ నిపుణులు బ ృందం తనిఖీచేస్తుందన్నారు. ఈ సంఘటనలో విజయవాడకు చెందిన 75 సంవత్సరాల వ్యక్తి మరణించినట్లు గుర్తించడం జరిగిందని, వారి కుమార్తెకు సమాచారం అందించగా వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకున్నారని, వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ప్రయాణీకులంతా క్షేమంగా ఉన్నారని, రైలు ప్రయాణీకులకు జిల్లా యంత్రాంగం ద్వారా బిస్కెట్లు, టీ, మంచీనీరు అందించడం జరిగిందని, ప్రమాదానికి గురైన రెండుబోగోలలో 142 మంది ప్రయాణీకులు ఉన్నారని, వారందరికీ ధైర్యం చెప్పడం జరిగిందని వారిని సామర్లకోటవరకు బస్సులలో తీసుకువెళ్లటం జరిగిందని, అక్కడ నుండి వివిధ రైళ్ల ద్వారా వారి గమ్యస్థానాలకు చేర్చుటకు రైల్వేశాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు.

# గుడి కట్టనివ్వండి మహాప్రభో...

**- నల్లమారమ్మ ఆలయ నిర్మాణం కొనసాగించవద్దంటూ కోర్టు ఆదేశాలు - దిక్కరిస్తే అధికారులు బలి - నిర్మాణం కొనసాగిస్తే కోర్టు ధిక్కరణ - అయోమయంలో గ్రామ, మండల, జిల్లా అధికారులు - బోర్డు పెట్టేందుకు వచ్చిన అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు - చేసేదేమిలేక వెనుదిరిగిన అధికారులు**





**అనకాపల్లి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మా ఊరి గ్రామదేవత నల్లమారమ్మ తల్లి ఆలయం నిర్మాణం కొనసాగించాలని, ఎట్టి పరిస్థితిలో ఆపభోమని బీఆర్టీ కాలనీ ప్రజలు ముక్తకంఠంతో వెల్లడించారు. అనకాపల్లి డిప్యూటీ ఎంపీడీఓ డి.రాము, పిసినికాడ పంచాయతీ కార్యదర్శి జీ నాగేశ్వరరావు, పలువురు కార్యదర్శిలతో కలిసి సోమవారం నల్లమారమ్మ ఆలయ నిర్మాణం ఆపాలంటూ ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో కోర్టు ఆదేశాలతో కూడిన హెచ్చరిక బోర్డును ఆలయం వద్ద ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా బీఆర్టీ కాలనీ ప్రజలు అడ్డుకున్నారు. ఈ సందరరేగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ బీఆర్టీ కాలనీ గ్రామదేవతగా అమ్మవారిని పూజిస్తున్నామన్నారు. కాలనీలో సుమారు 25 నుంచి 30 ఏళ్లుగా అమ్మవారికి గ్రామస్థులందరూ పసుపు, కుంకుమలు సమర్పించుకుంటూ భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారికి పూజలు చేస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులు అమ్మవారి గుడి ప్రభుత్వ ఆర్ అండ్ బీ స్థలంలో ఉందని కోర్టులో కేసులు వేసి అక్రమ నిర్మాణలంటూ తప్పుదొవ పట్టిస్తున్నారని వాపోయారు. అమ్మ గుడి నిర్మాణం ప్రజల ఆకాంక్ష అని దయచేసి అధికారులు ప్రజల కోరికలను మన్నించి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. మండల డిప్యూటీ ఎంపీడీఓ రాము మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వుల ప్రకారం అమ్మవారి ఆలయ నిర్మాణం నిలుపుదల చేయాలని లేని పక్షంలో కోర్టు ధిక్కరణ కింద కేసులు నమోదుకు పోలీసు, రెవెన్యూ, మండల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన తహశీల్దార్ సమక్షంలో ఆదేశాలు ఇస్తారని సహకరించమని ప్రజలను కోరినా ఫలితం లేకపోవడంతో చేసేదేమిలేక సిబ్బందితో సహా వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో సమీప గ్రామ కార్యదర్శులు సత్యనారాయణ పురం జగదీశ్, మార్టూరు శ్రీనివాసరావు, బవులవాడ శివ అప్పారావు, మెట్టపాలెం సురేష్, కాలనీ పెద్దలు మొల్లేటి శివాజి, పెద్దిశెట్టి రమేష్, బుద్ద నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మళ్ల శ్రీనివాసరావు, యల్లపు వెంకటరావు, బండి రాధిక, పెద్దిరెడ్డి దుర్గా, కుమార్రాజా, పొలమరశెట్టి నూకరాజు, కూటమి నాయకులు, గ్రామ యువకులు, ప్రజలు, మహిళలు, వ ృద్ధులు తదితరులు పాల్గోన్నారు.

# సిపిఎం నేతపై పిడి యాక్ట్ పై బల్క్ పార్క్ వద్ద ఉద్రిక్తత

**- ఉద్యమాలకు ఊపిరి పోసిన బల్క్ డ్రగ్ పార్క్ - సిపిఎం నేతపై పిడి యాక్ట్ పెట్టడంతో ఆందోళనలను ఉధృతం అవుతున్నాయి**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** బల్క్ డ్రగ్ పార్క్ ఆందోళనలు తగ్గు ముఖం పట్టాయి అనేసరికి సిపిఎం నాయకుడ్ని పీడి యాక్ట్ లో అరెస్ట్ చేయడంతో మరోమారు బల్క్ ప్రాంతం అల్లర్లకు, ఉద్యమాలకు వేదిక కానుంది. నక్కపల్లి మండలంలో సుమారు 1200 ఎకరాలు బల్క్ ట్రక్ పార్క్ కోసం కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ పరిశ్రమలకు కావలసిన ప్రధాన మౌలిక సదుపాయాలైన రోడ్లు భవనాల నిర్మాణాన్ని చేపట్టింది. అయితే పార్కు కారణంగా తమ జీవనోపాధి కోల్పోతామని అంటూ రాజీపేటకు చెందిన మత్స్యకారులు ఆందోళనతో ఉద్యమ బాట పట్టారు గత వైసిపి ప్రభుత్వం లో బల్క్ ట్రక్ పార్కు వ్యతిరేకమైన టిడిపి నేడు అధికారంలోకి రావడంతో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు శుభకం వ్యక్తం చేయడం పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశాలు కల్పించడం అక్కడి మత్స్యకారులకు ఆగ్రహం తెప్పించాయి. భారీ ఎత్తున బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేకంగా ఉద్యోగం చేపట్టిన మత్స్యకారుడు హఠాత్తుగా జాతీయ రహదారి చేరుకుని రాస్తారోకో చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా పార్క్ వ్యతిరేకతపై తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి అమాయక భక్తికారులను ప్రభుత్వం మభ్యపెడుతో ఉందని ఆందోళనలతో పలు పార్టీల నాయకులు కాజీపేట ఉద్యమానికి తమ మద్దతును ప్రకటించారు అయితే ఇటీవల సీఎం చంద్రబాబు తాళ్లపాలెం పర్యటన సందర్భంగా రాజీపేటలో ఎంపిక చేసిన కొందరు మత్స్యకారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాజయ్యపేట పరిసరాలలో గోడౌన్లు, వాటర్ ట్యాంక్స్, వెహికల్ పార్కింగ్ మాత్రమే ఏర్పాటు చేస్తారని బల్క్ పార్క్ విషయంలో అపోహలకు తావు లేదని వివరించినట్లు మత్స్యకారులు చెబుతున్నారు .అయితే ఉద్యమం సద్దుమణిగింది అన్న సమయంలో సిపిఎం నాయకులు పై అక్రమ కేసులు బరాయించడంతో ఆందోళనలు మళ్లీ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. బల్క్ డ్రగ్ పార్కు 2000 ఎకరాలు కావాల్సి ఉన్నప్పటికిని 1200 ఎకరాలు మాత్రమే ఉండడంతో మరో ఎనిమిది వందల ఎకరాలు భూసేకరణ చేయటానికి ఇప్పటికే ఏ పి ఐ సి సి అధికారులు తమ చర్యల ప్రారంభించారు. వీటిలో తీనార్ల,జానకియ పేట, గుర్రాజుపేట వంటి గ్రామాలు శివారు ప్రాంతాలలో ఉన్న 800 ఎకరాల భూసేకరణ జరిపి పూర్తిస్థాయిలో బల్క్ డ్రగ్ ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యం గా కనిపిస్తోంది. బల్క్ డ్రగ్ పార్క్ సి ఆర్ జెడ్ నిబంధనలకు లోబడే జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తమ ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లో పార్క్ ఏర్పాటు చేయడం విరుద్ధమని అంటూ మత్స్యకారులు ఆందోళన దిగడంతో ఈ ప్రాంతమంతా ఏ క్షణానికి ఏం జరుగుతుందో తెలియని వింత పరిస్థితి నెలకొంది.




# లోకొండ పంచాయతీని విభజన చేయొద్దు



**సీతంపేట డిసెంబర్ 29మేజర్ న్యూస్ :** లోకొండ పంచాయతీని విభజన చేయొద్దని హీరమండలం లోకొండ గ్రామస్థుడు ఎల్.ఎర్రన్నాయుడు కోరారు. సోమవారం ఏపీఓ చినబాబు ఆధ్వర్యంలో పీజేఆర్ ఎస్ కార్యక్రమం జరిగింది. 15మంది గిరిజనులు వినతులు ఇచ్చారు. ట్రాక్టర్, రుణాలు, స్కూల్ బిల్డింగ్‌కు బాత్ రూమ్, మరుగుదొడ్లు నిర్మించాలని, పట్టాదారు పుస్తకాలు అందించాలని పలువురు గిరిజనులు వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో సునీల్, టిడబ్ల్యూఈఈ రమాదేవి, డిఈఈ నాగభూషణ్, పిహెచ్ఓ వెంకటి గణేష్, తహసీల్దార్ శ్రీకన్య, ఎంపిడిఓ బిబి మిశ్రా, సిఎంఓ చిరంజీవి, సూపరెండెంట్ ఎల్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంతో ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి

**- అధికారులకు హితవు పలికిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి - వివిధ సమస్యలపై అందిన 144 వినతులు**





**పార్వతీపురం, డిసెంబర్ 29 : మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంతో ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలని, ఆ దిశగా వినూత్న రీతిలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు హితవు పలికారు. ఒకే సమస్యపై ఫిర్యాదులు పలుమార్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి పక్కా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులతో సంబంధిత అధికారి తప్పనిసరిగా ఫోన్ ద్వారా సంప్రదించాలని, రీ ఓపెన్ అవుతున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తగిన విధంగా ఎండార్స్మెంట్ వేసి ఇవ్వాలని చెప్పారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జేసీ సి. యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 144 వినతులు అందజేశారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 55 ఉండగా, 89 అర్జీలు ఇతర అంశాలకు చెందినవిగా ఉన్నాయి. దీనిలో భాగంగా కలెక్టర్ గత వారం జరిగిన పీజీఆర్ఎస్‌పై సమీక్షించి. క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాలని సూచించారు. గత నెల, ఈ నెల పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇందుకు కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందుందు కొనసాగాలని ఆకాంక్షించారు.

**రెవిన్యూ దరఖాస్తుల వివరాలు :** కొమరాడ మండలం కొట్టు గ్రామానికి చెందిన ఎన్.శ్రీరాముల నాయుడు తనకు చెందిన భూమి తన తమ్ముడు పేరున నమోదయిందని పూర్తి దర్యాప్తు చేసి, నా పేరును రికార్డులలో నమోదు చేయాలని దరఖాస్తు అందజేశారు. సాలూరు మండలం గుమడాం గ్రామానికి చెందిన బి. ఆదినారాయణ, బి.సత్యం భూములను ఆన్లైన్లో నమోదు చేయాలని అర్జీ అందజేశారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి చెందిన డి.రవి తన వ్యవసాయ భూములకు 1బి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

**సాధారణ దరఖాస్తుల వివరాలు :** పార్వతీపురం పట్టణానికి చెందిన పి.రజినీ, భామినికి చెందిన టి.సరస్వతి వితంతువు పెన్షన్ లు మంజూరు చేయాలని కోరారు.సీతానగరం మండలం పాపమ్మవలస గ్రామానికి చెందిన ఎన్.అప్పలనాయుడు వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం. సుధారాణి భాగస్వామ్యం కాగా వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువల్లో చెత్తా చెదారం వేయొద్దు

**- పంచాయతీ డిఓ బి.రామకృష్ణ**





**సీతంపేట డిసెంబర్ 29మేజర్ న్యూస్ :** కాలువల్లో చెత్త వేయరాదని ప్రతిరోజూ పారిశుద్ధ కార్మికులు ద్వారా చెత్త సేకరణ జరుగుతుందని ప్రజలు గమనించి పంచాయితీ అధికారులకు సహకరించాలని రామకృష్ణ కోరారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు అనేవి సీతంపేటలో కూడా చేయడం జరుగుతున్నది దీనిలో భాగంగా సీతంపేట వీధుల్లో సోమవారం కాలువలలో పూడికి చేయించి శుభ్రం చేయించడం జరిగింది. సదరు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆరిక కళావతి, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ శ్రీనివాసరావు హాజరై తగు సూచనలు చేయడం జరిగింది సదరు కార్యక్రమంలో బి.రామకృష్ణ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# చదురు గుడికి చేరుకున్న శ్రీ పెదపోలమాంబ



**- శంబరలో ప్రారంభమైన పోలమాంబ ఉత్సవాలు**

**- దారి పొడుగున బాణాసంచా వెలుగులు**

**- కోలాట నృత్య ప్రదర్శనలతో చదురు గుడికి చేరిన అమ్మవారు**



**మక్కువ,డిసెంబర్ 29 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన, ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర లో భాగంగా శ్రీ పెద పోలమాంబ అమ్మవారిని సోమవారం నాడు రాత్రి గ్రామంలో గల చదురు గుడికి తీసుకువచ్చారు. జనవరి 26, 27,28 , వ తేదీల్లో జరగనున్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా పూర్వాచారం ప్రకారం ముందుగా శ్రీ పెద పోలమాంబ ను గ్రామంలో తీసుకురావడం ఆనవాయితీ. ఈ మేరకు సోమవారం రాత్రి 8 గంటల సమయంలో పూజారి కుటుంబీకులు, రివ్వునాయిళ్లు, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ పెద్దలు పిన్నలు ఆలయ నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ తో సహా శ్రీ పెద పోలమాంబ అమ్మవారిని గ్రామంలోకి తీసుకువచ్చేందుకు శీబిల్లి పెద్ద వలస గ్రామ రహదారికి చేరుకున్నారు. అప్పటికే పూజారి కుటుంబం సిద్ధం చేసిన అమ్మవారి ఘటానికి ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారిని గ్రామానికి రావాల్సిందిగా ముందుగా పూజారి కుటుంబీకులు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి గ్రామ పెద్దలు పిల్లలు, రివ్వ నాయుళ్లు , ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు అందించారు.

తదుపరి శ్రీ పెద పోలమాంబ అమ్మవారిని సన్నాయి, మంగళ వాయిద్యాలు మ్రోగుతుండగా, బాణాసంచా వెలుగులు విరజులుతుండగా, మరోపక్క కోలాట, తప్పిడి గుళ్ళు న ృత్యాల మధ్య అమ్మవారు వనం గుడికి అడుగులు వేశారు. ఈ సమయంలో గ్రామంలో గల మహిళలు పసుపు కుంకుమ లతో అమ్మవారికి ఎదురెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు సమర్పించుకున్నారు. ఈ సందరరేగా ఆలయ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. తదుపరి అమ్మవారు రాత్రి తొమ్మిది గంటల సమయంలో గ్రామంలో గల చదురు గుడిలో కొలువైనారు. ఇలా గ్రామానికి చేరుకున్న పెద అమ్మవారు వారం రోజులపాటు గ్రామంలో రాత్రిపూట తిరువీధి సాగిస్తారు. వచ్చే సోమవారం నాడు శ్రీ పెద్ద పోలమాంబ అమ్మవారి తొలి యేళ్లు ఉత్సవాలు జరుగుతాయి.

అంపకోత్సవంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అమ్మవారు బంగారు పూతతో చదురు గుడి నుండి నూతన వస్త్రాలపై నడుచుకుంటూ బయలుదేరిన శ్రీ పోలమాంబ వారు



తొలి పూజ కోసం తమ కన్నవారిగా చెప్పుకునే గిరడ వారింటికి వెళ్తారు. రెండవ పూజ కోసం అప్పటి గ్రామ కరణం కుప్పిలి వారింటికి వెళతారు. తదుపరి మూడవ పూజ కోసం అప్పటి గ్రామ మున్సబ్ వారింటికి వెళతారు. తదుపరి రాత్రంతా గ్రామస్తుల పూజ కోసం గ్రామంలో తిరువీధి చేస్తారు. తదుపరి బుధవారం ఉదయం గద్దే వద్ద ఉయ్యాల కంబాల ఉత్సవంతో భక్తులకు కనువిందు చేస్తారు. ఇలా శ్రీ శంబర పెద పోలమాంబ ఉత్సవం జరుగుతుంది. సోమవారం శ్రీ పెద పోలమాంబ అమ్మవారి నీ తెచ్చే కార్యక్రమంలో చైర్మన్ నైలాన్ తిరుపతి రావు తో పాటు కమిటీ సభ్యులు, ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, మాజీ చైర్మన్లు గంజి కాశి నాయుడు, వసంతల భాస్కరరావు , పూడి దారి నాయుడు , ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ,ఆశాదీ ,ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ తో పలువురు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా అప్పలనాయుడు



**చీపురుపల్లి డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) విజయనగరం జిల్లా గౌరవాధ్యక్షులుగా మండలంలోని ఇటకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మీసాల అప్పల నాయుడు మూడోసారి ఎన్నికయ్యారు. విజయనగరం కణపాక లో గల శేషగిరి విజ్ఞాన కేంద్రం ఆవరణలో ఆదివారం జరిగిన జిల్లా 51వ కౌన్సిల్ సమావేశంలో ఆయనను జిల్లా మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం చీపురుపల్లి మండలంలోని చిననడిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. గతంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిలర్ ఆరు దఫాలుగా బాధ్యతలు నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఉపాధ్యాయులు, మిత్రులు అభినందనలు తెలిపారు. విద్యారంగ సమస్యలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తామన్నారు.

## నాలుగో విడత రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలి




**గుర్ల, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** మండలంలో జరగనున్న నాలుగో విడత భూ రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్వేయర్ శివ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని పెనుబర్తి, తాతావారి కిట్టలి,పెదబంటుపల్లి గ్రామాలలో నాలుగో విడత భూసర్వేను సోమవారం ప్రారంభించారు.ఈ మేరకు రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రెవిన్యూ సిబ్బందితో ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో సర్వే నిర్వహించే సమయంలో రైతులు వారి సమస్యలను అధికారులు ద ృష్టికి తీసుకువచ్చి అక్కడికక్కడ పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.రెవిన్యూ సమస్యలను ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు చేపడుతున్నట్టు ఈ సందరరేగా ఆయన వివరించారు.వచ్చేనెల రెండు తేదీ నుంచి ఆరు గ్రామాలలో రీ సర్వే జరగ నునన్నట్టు తెలిపారు. ఆయా గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్వేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంచాన సన్యాసినాయుడు,మండల అప్పలనాయుడు తదితర ఆయా గ్రామ పెద్దలు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 31న రాత్రి తాగి వాహనాలు నడిపితే కేసులు తప్పవు

**- ఎస్సై సాగర్ బాబు హెచ్చరిక**

**తెర్లాం, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వారి ఆదేనుసారం ఈనెల 31వ తేదీన సాయంత్రం గాని రాత్రి వరకు తాగి వాహనాలు నడిపితే వారిపై కేసును నమోదు చేస్తామని స్థానిక ఎస్సై సాగర్ బాబు ఒక ప్రకటనలో హెచ్చరికలు జారీ చేశారు. మద్యం తాగి అల్లర్లు గాని లేని పోని తగదాలు సృష్టించి ఎవరినైనా అమానుషంగా ప్రవర్తించిన తాగి శృతి మించి అగత్యాలకు పాల్పడిన వారిపైన కేసులను నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన మరోసారి హెచ్చరించారు.

## 4న హిందూ సమ్మేళనం



**చీపురుపల్లి డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** హిందూ సమ్మేళనం కార్యక్రమం నాలుగున పట్టణంలో నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి నిర్వాహకులు పివి రామయ్య, పి.అప్పల నాయుడు, డి.అశోక్ కుమార్, కె.అచ్యుత రావులు తెలిపారు. ఈమేరకు వారు సోమవారం కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. పట్టణంలోని అయోధ్య మైదానం, పాత మామిడికాయ శాల ప్రాంతంలో సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. కులాలు, ప్రాంతాలు, వృత్తులు, పార్టీలకు అతీతంగా హిందువులంతా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

## వైకుంఠ ఏకాదశి కి కొట్యాడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సర్వం సిద్ధం

**- పూర్తి అయిన ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు - పాల్గొనున్న దివ్యామృత స్వామిజి**



**లక్క వరపు కోట డిసెంబర్ 30 (మేజర్ న్యూస్)** మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలం లోని కొట్యాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయంను సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు అలాగే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు తగిన పరవేశ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పూజలో పాల్గొనేందుకు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దివ్యా మృత స్వామి పాల్గొని ప్రవచనం చేయనున్నారు అని ఆలయ ధర్మకర్త కొట్యాడ మహేష్ తెలిపారు. అలాగే లక్ష తులసి దళార్చాన లక్ష పూజార్చాన కార్యక్రమం వంటివి నిర్వహించడం జరుగుతుందని ఉదయం 6 గంటల నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు మధ్యాహ్నం అన్న సమారాధన ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు అయన తెలిపారు

ఈ కార్యక్రమంకి మాజీ ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాస రావు ఇతర ముఖ్య నాయకులు హాజరు అవుతున్నారు అని తెలిపారు. పుష్య మాసం శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని సర్వేకాదశి/వైకుంఠ ఏకాదశి/ ముక్కోటి ఏకాదశి అంటారు. పుణ్యతిథి కావడం వల్ల దీన్ని మోక్షద ఏకాదశిగా కూడా పిలుస్తారు. ఇది సూర్యుడు దక్షిణాయానం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించడానికి ముందు వచ్చే ఏకాదశి.

వైకుంఠం తలుపులు తెరచుకునే ఈ పర్వదినాన మహా విష్ణువు గరుడ వాహనుడై మూడు కోట్ల మంది (ముక్కోటి) దేవతలతో కలిసి భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తారు. అందుకే దీనిని ముక్కోటి ఏకాదశి అని పేరు.( గుడికి ఉత్తర ద్వారం గుండా దర్శనం జరుగుతుంది.)

పురాణాల ప్రకారం.. ఒకప్పుడు రాక్షసుల హింసను భరించలేక దేవతలందరూ కలిసి ఉత్తర ద్వారం నుంచి ప్రవేశించి శ్రీ విష్ణుమూర్తిని దర్శించుకుని తమ గోడును వెళ్లబోసుకున్నారు. అప్పుడు శ్రీ మహా విష్ణువు అనుగ్రహించి రాక్షసుల బాధ నుంచి విముక్తి కలిగించినాడు. అందుకే ఉత్తర ద్వారం దర్శనం చేసుకుంటే మనల్ని వెంటాడుతున్న సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని భక్తుల నమ్మకం. మహా విష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే ఆయన అనుగ్రహంతో పాటు శుభాలు కలుగుతాయి. ఈరోజు విష్ణు సహస్రనామ పారాయణం చేయడం వల్ల సమస్త పాపాలు తొలిగి భగవంతుడి అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం.

ఈరోజు ఉపవాసం ఉండి ఎవరైతే మహా విష్ణువును ఆరాధిస్తారో.. ఉత్తరద్వార దర్శనం చేసుకొని విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారో వారికి దైవ అనుగ్రహం కలిగి మోక్షానికి మార్గం సిద్ధిస్తుందనే నమ్మకం ఎప్పటి నుంచో ప్రాచుర్యం లో వుంది. ముర అనే రాక్షసుడు దేవతల్ని ఇబ్బంది పెట్టడంతో వాళ్లంతా తమని రక్షించమంటూ విష్ణుమూర్తిని వేడుకున్న సమయం లో మహా లక్ష్మి శక్తి రూపం లో వచ్చి ముర ని సమహరించిన కారణంగా అప్పుడు అవతరించిన శక్తికి మహా విష్ణువు ఏకాదసి అని పేరు పెట్టడం జరిగింది అని పురా ణాలు తెలుపుతున్నాయి ఈ రోజున ఉపవాసం ఉన్నవారి పాపాలను పోగొట్టమంటూ ఆ శక్తి వేడుకోవడంతో, స్వామి తథాస్తు అనడంతోపాటు వైకుంఠప్రాప్తి కూడా కలుగుతుందని వరమిచ్చాడట. అప్పటినుంచీ వైకుంఠ ఏకాదశిని జరుపుకోవడం మొదలుపెట్టారని అంటారు. భారతదేశం అంతటా, వైకుంఠ ఏకాదశిని విష్ణువు దేవాలయాలు లేదా విష్ణు దేవాలయాలలో ఎంతో ఉత్సాహంతో మరియు భక్తితో జరుపుకుంటారు. భక్తులు శ్రీమహావిష్ణువును ప్రార్థించి, తులసి ఆకులతో పూజిస్తారు. రోజంతా ఉపవాసం ఉంటారు. మరియు విష్ణు పురాణం, శ్రీ విష్ణు సహస్రనామం మరియు నారాయణ కవచం పఠిస్తారు. భక్తులు భజనలు పాడుతూ విష్ణు కథలను వింటారు.

## సహాయనిధి ఆర్థిక పెన్నిది

**భోగాపురం, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదవారి జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా డెంకాడ మండలం అక్కివరం గ్రామానికి చెందిన పిన్నింటి రాజుకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.81,419లు చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థికంగా వెనుకబడిన, అత్యవసర వైద్య అవసరాల్లో ఉన్న బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో దాడిశెట్టి శ్రీనివాస్, పైల శంకర్రావు



తదితర అధికారులు పాల్గొన్నారు.

## న్యూఇయర్ సెలబ్రేషన్స్‌లో రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ నారాయణ రావు




29మేజర్ న్యూస్:డిసెంబర్ 31న న్యూ ఇయర్ సెలబ్రేషన్‌లో రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని గుర్ల ఎస్సై నారాయణరావు హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 31 రాత్రి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి,వాహనాలు నడుపుతున్న వారికి డ్రంకన్ డ్రైవ చెకింగ్లో పట్టుబడ్డ వారికి చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.హెల్మెట్,సీటుబెల్ట్ తప్పనిసరి ధరించాలన్నారు.అర్ధరాత్రి డీజే సౌండ్తో శబ్ద కాలుష్యం చేసినా,మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన,జీరో టాలరెన్స్ ఈవ్ టీజింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

18 ఏళ్ల లోపు వారికి మద్యం అందించడం నేరం అందించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.రోడ్లపై గుంపులు ఉన్నా,అడ్డంకులు సృష్టించినా వారిపై అత్యవసర పరిస్థితుల్లో 100,112 కుఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.ఈ సందరరేగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ నూతన సంవత్సరాన్ని సంతోషంగా, బాధ్యతాయుతంగా సురక్షితంగా జరుపుకుందా మణి ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : అభ్యుదయ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింత



**బొబ్బిలి, డిసెంబర్,29: మేజర్ న్యూస్ :** రక్తదానం అనేది స్వఛరేదమైన సేవ ప్రక్రియ అని అభ్యుదయ విద్యా సంస్థలు మరియు అభ్యుదయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీమతి డా.చింత శారద అన్నారు.సోమవారం బొబ్బిలిలోని గౌడ వీధిలో గల అభ్యుదయ పాఠశాలలో యన్ వి యన్ బ్లడ్ బ్యాంక్ మరియు బొబ్బిలి బ్లడ్ సెంటర్ సహకారంతో స్వఛరేద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని అభ్యుదయ విద్యా సంస్థలు కరెస్పాండెంట్ యం. కె.నాయుడు ( నాని) ప్రారంభించారు. ఈ సందరరేగా డా.చింత శారద మాట్లాడుతూ" 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం కి ముందుకు రావాలని ,యువత రక్తదానం పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో 144 మంది రక్తదానం చేశారు. రాజా కాలేజ్ కరస్పాండెంట్ సుజయ్ నాయన కి, విద్యార్థులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్ ఎస్ కాలేజీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సూర్తీ ఫౌండేషన్ అద్యక్షులు సాయి కుమార్, యన్ వి యన్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు, బొబ్బిలి బ్లడ్ సెంటర్ ఈశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

# ముగడలో సత్యవతమ్మ పెదకర్మ

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబీనాయన, ఉత్తరాంధ్ర రాజకీయ ప్రముఖులు**



**బాడంగి, డిసెంబర్ 29 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు మాతృమూర్తి, కీ.శే. తెంటు జయప్రకాష్ సహధర్మచారిణి తెంటు సత్యవతమ్మ పెదకర్మ కార్యక్రమం సోమవారం ముగడ న్యూ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్రకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై సత్యవతమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీనాయన), బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు కార్యక్రమానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.వీ.ఎస్.కె.రంగారావు (సుజయ్ నాయన), ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి , సాలూరు మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, రఘువర్మ తదితర రాజకీయ నాయకులు పాల్గొని తెంటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.బొబ్బిలి నియోజకవర్గం అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని శాంతియుతంగా, ఘనంగా నిర్వహించారు.

# మొక్కలు ప్రగతికి మెట్లు



**బాడంగి, డిసెంబర్ 29 (మేజర్ న్యూస్) :** మండలంలోని పూడివలస గ్రామంలో బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యం లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించ బడ్డాయి. ఎన్ఎస్ఎస్ చైర్పర్సన్ విజయ కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. సూర్యనారాయణ నేత ృత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత వారం రోజులుగా పలు సేవా కార్యక్రమాలు, వివిధ అంశాలపై సర్వేలు నిర్వహించారు.సోమవారం కార్యక్రమాల చివరి రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ చైర్పర్సన్ సిహెచ్. విజయ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కలు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆమె పిలుపునిచ్చారు. నాటిన మొక్కను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.చివరి రోజున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాలను శుభ్రపరచి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రీ సర్వ్ గ్రామసభల ర్యాలీలు



**శ ృంగవరపుకోట (మేజర్ న్యూస్ ) :** మండలంలోని బొడ్డవర మరియు చిన్న కండేపల్లి గ్రామాలలో సోమ వారం రి సర్వే గ్రామసభల ర్యాలీలు నిర్వహించామని వీఆర్వో శ్రీను సర్వేయర్ రఘురాం తెలిపారు ఈ సందర్భంగా బొడ్డవర గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవరపు మీనా అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో జనసేన నాయకుడు వబ్బిన సన్యాసి నాయుడు ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం శాశ్వతముగా భూమి సమస్యల పరిష్కారము కోసం రీసర్వ్ చేపట్టి రైతులకు తమ భూమి హక్కు పత్రాలు ఉచితంగా రైతులకు ఇవ్వాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాచ్చిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినీయోగం చేసుకోవాలన్నారు. రిసర్వేలో రైతులందరూ పాల్గొని తమ భూములు సర్వే సిబ్బందికి చూపించి ,ప్రభుత్వరికార్డ్స్ లో తమ భూములు ,పేర్లు నమోదు చేయించుకొని ఉచితంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందాలని రైతులకు సన్యాసి నాయుడు విజ్ఞపి చేశారు. అదేవిధంగా సర్వే యొక్క వివరాలను తెలుపుతూ సర్వేలో రైతులు పాల్గొని తమకు సహకరించాలని రెవెన్యూ సిబ్బంది కోరారు.ఈ కార్యక్రమములో టీడీపీ నాయకులు శ్రీను రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరాలి : భీశెట్టి

## ఘనంగా జిల్లా స్థాయి కోకో పోటీలు !!



**విజయనగరం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో పాల్గొని ఉన్నత స్థాయి కి చేరుకోవడానికి కృషి చెయ్యాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు సోమవారం పట్టణంలోని నేషనల్ స్కూల్లో జరుగుతున్న జిల్లా స్థాయి ప్రైవేటు స్కూళ్ల విద్యార్థుల కోకో పోటీలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి, విద్యార్థుల మనో నిబ్బరానికి దోహదం చేస్తాయని ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఉత్సాహం చూపాలని కోరారు. విజయనగరం జిల్లాలో గొప్ప క్రీడాకారులు ఉన్నారని 2024 లో శనపతి గురునాయుడు, 2025 లో రెడ్డి భవానీలు భారత దేశానికి అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్లో బంగారు పతకాలు సాధించి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, విజయ నగరం జిల్లాకు, దేశానికి గొప్ప కీర్తిని తీసుకు వచ్చారని వీరు ఇద్దరూ అత్యంత సామాన్య కుటుంబంలో జన్మించారని అన్నారు, నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్.వి.ఎన్. వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలోని దాదాపు 13 స్కూళ్ల విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారని ఒక్క రోజులో పోటీలు ముగిస్తామని, విద్యార్థులను ప్రోత్సహించాలని తొలిసారి ప్రయోగాత్మకంగా ఈ కోకో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు కూడా పోటీల పట్ల ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొడ్డు రామారావు,బొడ్డు రాజారావు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బుసాయవలస కళ్యాణ్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉత్తర ద్వారా దర్శనం



**రామ భద్రపురం.మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందరరేగా శ్రీశ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, స్వామి వారి వీధి, ఉత్తర ద్వార దర్శనం ఉదయం 5 గంటలకు ఏర్పాటు చేయబడినదని ఆలయ ధర్మకర్త కోరాడ వెంకటరావు కుమారుడు శ్యామ్.తెలిపారు. కావున భక్తులు యావన్మంది విచ్చేసి స్వామివారిని దర్శించి వారి కరుణా కటాక్షాలను పొందగలరని కోరారు. భక్తులకు అన్ని రకాల గా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్తలు ఈ సందర్భంగా తెలిపారు.

# దక్షిణ భారత విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలకు హారిక



**శృంగవరపుకోట** ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన భరి?కాణ హారిక దక్షిణ భారత ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ ఎంపిక పోటీలు ఈనెల 11, 12 తేదీలలో ఆంధ్ర యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరిగాయని, ఈ ఎంపిక పోటీలకు సెలక్షన్ కమిటీ మెంబెర్గా రెడ్డి శివకుమార్ వ్యవహరించారన్నారు. హారిక ప్రస్తుతం ఎస్ కోట పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి ఎ 2 వ సంవత్సరం చదువుతుందని, అనేక రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచిందన్నారు. హారిక జనవరి 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వారు రాజమండ్రిలో నిర్వహించబోవు దక్షిణ భారత ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆంధ్ర యూనివర్సిటీ తరపున పాల్గొంటుందని శ్రీరాములు తెలిపారు. ఈ ఈ దక్షిణ భారత సౌత్ జోన్ బ్యాడ్మింటన్ పోటీలలో 6 రాష్ట్రాలు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి, కేరళ ల యూనివర్సిటీలకు చెందిన సుమారుగా 150 మహిళా టీములు పాల్గొంటాయి అన్నారు. ఈ ఎంపికైన హారికను కళాశాల ప్రిన్సిపాల్ కసవరావు, ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ వి సత్యకర్, స్నేహ స్వఛరేద సేవా సంస్థ అధ్యక్షులు ఏ ఎస్ వెంకట్రావు, ఆనల మోహన్,ఆనల రమేష్ పాల్గొన్నారు.

# గ్రామ సభలను సక్రమంగా నిర్వహించండి



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** జనవరి 2వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలను సక్రమంగా నిర్వహిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు డి సూర్యా రావు కోరారు ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. స్థానిక పరిపాలనకు దిక్సూచి రాజ్యాంగబద్ధ గ్రామసభల సక్రమ నిర్వహణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే రాజ్యాంగబద్ధ గ్రామసభలు విజయవంతం కావాలని అందుకు డివిజనల్ పంచాయతీ అధికారులు డిప్యూటీ మండల డెవలప్మెంట్ అధికారులు తక్షణమే స్పందించి వెంటనే గ్రామ సభల షెడ్యూలు మీడియా ద్వారా గ్రామ సభకు సభ్యులు అయినటువంటి ఓటర్లకు తెలిసేలా చేయాలని కోరమన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్దాం

**భోగాపురం పిఎసిఎస్ అధ్యక్షులుగా పల్లంట్ల శ్రీనివాసరావు నియామకం**



**భోగాపురం, డిసెంబర్ 30: మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల భోగాపురం అధ్యక్షులుగా పల్లంట్ల శ్రీనివాసరావు నియామకమైనట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో 2010-12 మధ్య కాలంలో సొసైటీ డైరెక్టర్ గా పదవి అలంకరించిన శ్రీనివాసరావు ఇటీవల కూటమి ప్రభుత్వంలో పిఎసిఎస్ అధ్యక్షుని నియమించడం అభినందనీయం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తామని, సహకార సంఘంలో సభ్యులందరికీ రుణాలు అందజేస్తామన్నారు. ప్రధానంగా సబ్సిడీ లోన్స్ తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొస్తామన్నారు. సహకార సంఘాన్ని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి

**– టియన్టీయుసి జాతీయ కార్యదర్శి మమ్ముల**



**రామభద్రపురం, డిసెంబర్ 29 (మేజర్.న్యూస్) :** గత ప్రభుత్వం ఏపియస్ ఆర్టీసీ సంస్థను బలహీన పరుస్తూ సంస్థ ఆస్తులు అమ్మకాలు చేయాలనే ఉద్దేశంతో మాత్రమే ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించారని,దానితో ఉద్యోగులు పెనంలోనుండి పొయ్యిలో పడ్డారని టియన్టీయుసి జాతీయ కార్యదర్శి,ఏపియస్ ఆర్టీసీ కార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు అన్నారు.సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపియస్ ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడానికి క్రుషి చేస్తున్నారని దానిలో భాగంగానే నూతన బస్ లు కొనుగోలుకు, ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలుకు ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు.సిబ్బంది కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రిని,అధికారులను ఆదేశించారని, తిరుపతి, విశాఖపట్నం,విజయవాడ వంటి పెద్ద బస్ స్టేషన్లను ఆధునీకరిస్తూ వ్యాపార సముదాయాలుగా మార్చాలని నిర్ణయించడం ఆర్టీసీని బలోపేతం చేయడమేనని తెలిపారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం స్త్రీశక్తి కోసం సుమారు 400కోట్ల రూపాయలను మొదటి విడతగా,ఆగస్ట్ వరకు మరో 600కోట్లు విడుదల చేయడం ముదావహమని అన్నారు. సంస్థ బాగుపడాలంటే కార్మికులు,ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, మెడికల్ అన్ ఫిట్ అయ్యే అన్ని కేటగిరీల ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగం కానీ,అదనపు ఆర్ధిక లాభాలతో నగదు చెల్లింపులు చేయుటకు ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణకు,సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## రెడ్డివాని వలస గ్రామాన్ని పంచాయతీగా విభజించాలి



సీతానగరం డిసెంబర్ 29 మేజర్ న్యూస్: మండలంలో రామవరం పంచాయతీ పరిధిలో వున్న రెడ్డివాని వలస గ్రామాన్ని పంచాయతీగా విభజించాలని కోరుతూ ఎంపీడీవో ఏం ఎల్ ఎన్ ప్రసాద్ కి గ్రామస్థాయి తీర్మాన కాపీని ఆ గ్రామస్తులు అందజేయడం జరిగింది ఈ మేరకు ఆ గ్రామ పెద్దలైనా రెడ్డి లక్ష్మనాయుడు మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్య అయినా లేదా ఎటువంటి విషయాలు కనుక్కోవాలి అనుకున్న సుమారు గ్రామం నుండి రెండున్నర కిలోమీటర్ దూరంలో ఉన్న రామవరం పంచాయతీ కార్యాలయంకు లేదా మూడున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్ వెంకంపేట సచివాలయం కి వెళ్ళవలసి వస్తుందని దానికి తోడు మూడున్నర కిలోమీటర్ దూరంలో కోపరేటివ్ సొసైటీ కి. మూడున్నర కిలోమీటర్ల దూరం అలాగే రామవరం. రెడ్డివానివలస చదువుకునే పిల్లలు ఆర్ వెంకంపేటలో ఉన్న హై స్కూల్ కి వెళ్లాలంటే సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉందని దానికి తోడు రైల్వే ట్రాక్ కూడా ఉందని దానివల్ల పిల్లలు స్కూలుకు వెళ్లేటప్పుడు తీవ్ర జాప్యం కలుగుతుందని మండలంలో సుభద్ర సీతారాంపురం తక్కువ ఓటు ఉన్న ఈ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ ప్రభుత్వం గుర్తించి ఏర్పాటు చేసి ఉన్నారని అలాంటప్పుడు నిత్యం సమస్యలు ఎదుర్కొంటున్న మాలాంటి గ్రామాన్ని ప్రత్యేకంగా పంచాయతీగా తీర్మానం చేయాలని కోరుతూ గ్రామస్తులు అందరూ కలిసి తీర్మానం చేసుకొని స్థానిక అధికారులకు అందజేయడం జరిగింది తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అందరు కలిసి ముందుకెళ్దాం

### అరకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షురాలు తేజోవతి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గం లో అందరం కలిసి ముందుకెళదామని, తద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతం చేద్దామని నూతనం గా ఎంపిక అయిన అరకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షురాలు మేజోరు తేజోవతి అన్నారు. సోమవారం పాలకొండ లో ఆమె పర్యటించారు. ముందుగా శ్రీ కోట దుర్గ అమ్మవారి ని దర్శించుకున్నారు. అనంతరం టిడిపి పార్టీ కార్యాలయం లో పాలకొండ నియోజకవర్గం బాద్యులు పడాల భూదేవి తో కలిసి ఆమె పార్టీ క్యాడర్ తో మాట్లాడారు. నియోజకవర్గం లో టిడిపి పార్టీ బలోపేతం కు అందరం కలిసి పాటుపడాలన్నారు. అనంతరం పట్టణం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు పల్ల కొండలరావు ను ఆయన స్వగృహం లో మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ కార్యక్రమం లో మజ్జి జయ శంకర్, జాడ శ్రీధర్,జయ లక్ష్మీ, తోట ముఖలింగం, గుమ్మిడి సింహాద్రి, సవర మాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచగవ్య పిచికారితో 20 శాతం అధిక దిగుబడులు



**పాచిపెంట, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** పంటలలో పంచగవ్య ద్రవం పిందె దశలో 15 రోజుల వ్యవధిలో ఎకరానికి మూడు లీటర్లు చొప్పున రెండుసార్లు పిచికారి చేసుకుంటే 20 శాతం అధిక దిగుబడులు వస్తాయని శాస్త్రీయంగా నిరూపించబడిందని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు. మండలంలో సోమవారం పనుకు వలస గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ ఆధ్వర్యంలో మహిళా రైతు చెల్లూరు గంగమ్మ 10 ఎకరాలకు పంచగవ్య తయారు చేసే విధానం పై అవగాహన కల్పించారు. తయారీ విధానం: ముందుగా 5 కిలోల ఆవు పేడలో ఆరా లీటరు నెయ్యి కలిపి వారం రోజులు మొరగ పెట్టి ఉదయం సాయంత్రం 5 నిమిషాల పాటు కలిపి ఉంచాలి . వారం రోజుల తర్వాత దీనికి మూడు కిలోల బెల్లం, మూడు లీటర్ల జీలుగా కళ్ళు, మూడు లీటర్ల ఆవు పాలు, మూడు కిలోల పెరుగు, మూడు లీటర్ల కొబ్బరినీళ్లు, ముగ్గిన అరటి పళ్ళు, రెండు కిలోల బూడిద గుమ్మడికాయ గుజ్జు కలిపి మూడు లీటర్ల ఆవు మూత్రం పోసి బాగా కలియబెట్టాలి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఐదు నిమిషాల పాటు బాగా కలియబెట్టి 15 రోజులు ఈ విధంగా చేసిన తర్వాత వడగట్టి ఎకరానికి మూడు లీటర్ల చొప్పున పిచికారి చేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల మరియు రైతులు పాల్గొన్నారు.

## నేడు శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనం

### – తోటపల్లి ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి – ముక్కోటి(వైకుంఠ)ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి







**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ముక్కోటి (వైకుంఠ)ఏకాదశి సందరేగా తోటపల్లి శ్రీకోదండ రామస్వామి ఆలయంలో మంగళవారం ఉత్తర ద్వార దర్శనం కార్య క్రమమును ఘనంగా నిర్వ హించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందరేగా ఉదయం శ్రీరామ సుప్రభాత సేవ, ఆరాధన మంగళశాసనములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈమేరకు మంగళవారం ముక్కోటి ఏకాదశి సందరేగా శ్రీకోదండ రామ స్వామి ఆలయంలో ఉదయం ఎనిమిది గంటలకు శ్రీకోదండరామ స్వామి ఆలయం నుండి శ్రీస్వామి వారి ఉత్సవము మూర్తులు తిరువీధి మహోత్సవ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం కార్య నిర్వాహన అధికారి బండ్లమూడి శ్రీనివాస్ సోమ వారం తెలిపారు. అత్యంత పవిత్రమైన ముక్కోటి(వైకుంఠ)ఏకాదశి పర్వదినము నాడు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు శ్రీ కోదండరామస్వామిని దర్శించుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోరారు. ముక్కోటి ఏకాదశి సందరేగా ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమంకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఈవో బండ్లమూడి శ్రీనివాస్ కోరారు.

## విద్యార్థినులకు పోషకాలతో వున్న ఆహారం అందించాలి

### – ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి – ప్రిన్సిపాల్ రజనికుమారితో కలిసి పరిశీలించిన ఎంపీడీవో – విద్యార్థులతో భోజనం చేసిన ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** రక్తహీనత నివారణే ధ్యేయంగా గురుకుల పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థిను లకు పోషకాలతో కూడిన ఆహార మును అందించాలని మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాలను సోమ వారం ఎంపీడీవో జి.పైడితల్లి పరిశీలిం చారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల మరియు కళాశాలను పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించిన అనం తరం రుచి చూశారు. అదే విధంగా మధ్యాహ్నం అక్కడే విద్యార్థిను లుతో పాటు గురు కుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనికుమారి, ఇతర ఉపా ధ్యాయ సిబ్బందితో కలిసి ఎంపిడివోజి పైడితల్లి భోజనం చేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనికుమారికి ఎంపీడీవో పైడితల్లి సూచించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు విద్యార్థులకు అందించే ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఆహారంలో ఆకుకూరలు తప్పని సరిగా వేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనము ను అందజేయాలని ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారికి తెలియజే శారు. ఈపరిశీలనలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠ శాల, కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనికుమారి,గురుకుల పాఠశాల మరియు కళాశాల సిబ్బం ది పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో పంచాయితీలన్నీ టిడిపి కైవసం కోసం కలిసి పనిచేద్దాం



**సీతంపేట డిసెంబర్ 29మేజర్ న్యూస్ :** సీతంపేట మండలంలోని తెలుగు దేశ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపిక చేసిన అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజూరు తేజోవతి కి పాలకొండ నియోజకవర్గ తెలుగు దేశ పార్టీ ఇన్చార్జి పడాల భూదేవి మర్యాద పూర్వకంగా ఆహ్వానించ పూల మాలలతో శాలువ తో సత్కారం చేశారు. అనంతరం పాలకొండ నియోజకవర్గ తెలుగు దేశ పార్టీ ఇన్చార్జి పడాల భూదేవి మాట్లాడుతూ ఇంతవరకు మన అరకు పార్లమెంట్ స్థానంలో ఎంపిక అయిన మన ఎంపీ (వైసీపీ)గారు మన మండలం లో ఎక్కడ పర్యటించడం లేదని మన గిరిజనులు పట్టించు కోలేదని అందుకే అందుకు మనకు ఎంపీ నిధులు రాలేదు. కనుక మన గిరిజన ప్రాంతం వెనుక బడిపోయిందని వాపోయారు. ఇప్పుడు మన అందరం కలిసి కృషి చేసి మన తెలుగు దేశ ఎంపీ ని గెలిపించు కొని మన మన గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మన అందరం కలిసి ఎటువంటి తారతమ్యాలు లేకుండా మన మండలం లో ఉన్న అన్నీ పంచాయితీలు తెలుగు దేశ పార్టీ కైవశం చేసుకునేలా కృషి చేయాలని కోరారు. అనంతరం అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజూరు తేజోవతి గారు మాట్లాడుతూ ఇంతవరకు కూటమి ఆదేశాల మేరకు కలసి పనిచేశాం ఇప్పుడు మన తెలుగు దేశం ప్రభుత్వం ఆదేశాల మేరకు మన పార్టీ బలోపేతం చేయడానికి నావంతుగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రభుత్వం గుర్తించి నాకు ఈ పదవిని ఇచ్చి మరింత బాధ్యత అప్పగించారని ఆ బాధ్యతను సంపూర?ంగా స్వీకరించి ఆ బాధ్యత నెరవేరుస్తానని ఆమె తెలిపారు .అనంతరం నూతనంగా ఎంపికైన అరకు పార్లమెంట్ కార్యదర్శి బిడ్డిక జయలక్ష్మి గారికి పాలకొండ నియోజకవర్గ తెలుగు దేశ పార్టీ ఇంచార్జీ పడాల భూదేవి గారు,అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజూరు తేజోవతి గారు, మరియూ తెలుగు దేశ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆమెకు శాలువ తో సన్మానం చేశారు. ఆమె మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి ఈ బాధ్యత అప్పగించి నందుకు ప్రభుత్వం కు నేను రుణపడి ఉండి కష్టపడి పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. నాకు ఈ పదవి ఇచ్చి నందుకు మా నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతంపేట మండల అధ్యక్షుడు తోట.ముఖలింగం గారు,సవర.మాలయ్య ౧ అద్వజర్ కమిటీ సలహాదారులు,మూర. మోహన్ రావు AMC డైరెక్టర్,సవర మంగయ్య AMC డైరెక్టర్, ex zptc పాలక రాజు బాబు గారు,కూర్మారావు, ex MPP. సవర కుంపి, ex సర్పంచి సంఘం నాయుడు,బిడ్డిక అప్పారావు, ex సర్పంచి సవర బాపన్న, ex సర్పంచి సవర సూర్యారావు, సూర్యం,విశ్వనాథం,సంతోష్ కుమార్,భాస్కరరావు, శరత్, సుధాకర్, వారహాలమ్మ,ప్రమీల,పుష్పలత, నెమలపురి మనోహర్,శోభన్ బాబు,కార్య కర్తలు,పాల్గొన్నారు.

## స్కేటింగ్ ఇన్ లైన్ అప్ లైన్ లో మాదవికి సిల్వర్ మెడల్

- అభినందనలు తెలిపిన వీసీ ఆచార్య రాజశేఖర్



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగంలో నాలుగేళ్ల బిఎస్సీ ఆనర్స్, ఏడాది ఎం.ఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చదువుతున్న కె. బిందు మాధవి కి స్కేటింగ్ లో సిల్వర్ మెడల్ వచ్చింది. ఇటీవల 63 వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు విశాఖలో డిసెంబర్ 5 నుంచి 15 వరకు జరిగాయి. ఈపోటీల్లో ఏయూ క్రీడాకారిణి కి ఇన్ లైన్ అప్ లైన్ లో సిల్వర్ మెడల్ సాదించిన సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీపీ రాజశేఖర్ సోమవారం ఆయన ఛాంబర్ లో క్రీడాకారిణి బిందు మాదవిని అభినందించారు. రాబోయే కాలంలో అంతర్జాతీయంగా ప్రతిభ సాదించి వర్సిటికీ పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్ పాల్గొన్నారు.

## సమస్యల వేగవంతమైన పరిష్కారం కోసం "రెవెన్యూ క్లినిక్"

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- కలెక్టరేట్లో పీజీఆర్ఎస్ తో పాటు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహణ - సాధారణ పీజీఆర్ఎస్ కు 262, రెవెన్యూ క్లినిక్ కు 72 వినతుల సమర్పణ



**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలంగా నలుగుతున్న రెవెన్యూ సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపడమే రెవెన్యూ క్లినిక్ ల ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు రెవెన్యూ సమస్యల త్వరితగత పరిష్కారం కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నామని, ఇక నుంచి ప్రతివారం పీజీఆర్ఎస్ తో పాటు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. జేసీతో పాటు తను కూడా వీటిని పర్యవేక్షిస్తానని చెప్పారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించగా, వీసీ హాలులో రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆర్డీవోలు, తహశీల్దార్లు అక్కడే అందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అక్కడికక్కడే ఆన్లైన్ లో చూసి సమస్య స్థితిగతులను చెప్పారు. అలాగే కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడిన కలెక్టర్ ప్రభుత్వ ఉద్దేశాలను, లక్ష్యాలను అర్థం చేసుకొని అధికారులు పని చేయాలని పేర్కొన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపేందుకు రెవెన్యూ క్లినిక్ దోహద పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారులంతా ఒకేచోట ఉండి ప్రజలకు సమాధానం చెప్పటం వల్ల వారిలో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రెవెన్యూ క్లినిక్ కోసం కలెక్టరేట్ కింది భాగంగా ప్రత్యేక డెస్కు ఏర్పాటు చేయటంతో పాటు, దరఖాస్తులు నింపేందుకు సహాయకులను నియమించారు. ప్రజలను దగ్గరుండి వీసీ హాలులో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ వద్దకు తీసుకెళ్లారు. ప్రజలు అధికారుల ఎదురుగా కూర్చొని ఫిర్యాదు ఇవ్వడానికి, సమస్య చెప్పుకోడానికి వీలుగా కుర్చీలు వేయటంతో పాటు, ఇతర ఏర్పాట్లు చేశారు.సాధారణ పీజీఆర్ఎస్ కు 262, రెవెన్యూ క్లినిక్ కు 72 వినతులురాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖపట్టణం కలెక్టరేట్లోని మీటింగు హాలులో పీజీఆర్ఎస్, వీసీ హాలులో రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. వారి నుంచి కలెక్టర్, జేసీ, ఆర్డీవోలు, తహశీల్దార్లు ఫిర్యాదులు స్వీకరించారు. మీటింగు హాలులో జరిగిన పీజీఆర్ఎస్ లో జీవీఎంసీ, పోలీస్ తదితర శాఖలకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రజలు 262 వినతులు సమర్పించగా, వీసీ హాలులో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లో ప్రజలు 72 వినతులు సమర్పించారు. ప్రభుత్వ భూములు, జిరాయితీ భూముల ఆక్రమణ, అసైన్మెంట్, జీవో 296 ప్రకారం క్రమబద్ధీకరణ, 22ఏ జాబితా నుంచి భూముల తొలగింపు తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అందులో ఉన్నాయి.

# భీమిలి రిసార్ట్స్ లో వ్యభిచారం

- పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు, ముగ్గురు విటులు, ఒక నిర్వాహకురాలు
- వ్యభిచారం గుంపులోకి దించింది సొంత తల్లే?
- గుట్టు రట్టు చేసిన భీమిలి పోలీసులు






**భీమిలి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** భీమిలి సముద్ర తీరంలో ఒక ప్రముఖ రిసార్ట్ లో గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు రట్టు చేశారు. ఒక బీచ్ రిసార్ట్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ముందస్తు సమాచారంతో భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు నేతృత్వంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు మహిళలను, ముగ్గురు విటులను,ఒక నిర్వాహకురాలను అదుపులోనికి తీసుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న ఇద్దరు మహిళల లో ఒక మహిళ హైదరాబాద్ కు, మరొక మహిళ స్థానిక మహిళగా గుర్తించారు. మత్స్యకార వ్యాపార నిమిత్తం కైకలూరు నుండి భీమిలి వచ్చినటువంటి ముగ్గురు వ్యక్తులు భీమిలి నుండి తగరపువలస వెళ్లే రోడ్డు లో మినీ స్టేడియం ఎదురుగా ఉన్నటువంటి ఒక ప్రముఖ రిసార్ట్ లో రూమ్ తీసుకొని వ్యభిచారం జరుపుతున్న సమయంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇద్దరు మహిళల లో స్థానికంగా ఉన్న మహిళ ఎవరైతే ఉన్నారో ఆమెను స్వయానా సొంత తల్లే ఈ వ్యభిచారం గుంపులోకి దించినట్లు తెలుస్తుంది. పిల్లలకు మంచి,చెడు కు మధ్య ఉన్న తేడాను చెప్పి పెంచవలసిన తల్లే ఇటువంటి దారుణానికి వడి కట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది.స్థానిక భీమిలి పోలీసులకు ఎవరైతే ఫిర్యాదు చేశారో ఆ వ్యక్తి కూడా స్థానికంగా ఉన్న మహిళను చాలాసార్లు వేధింపులకు గురి చేసాడనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కొద్దిరోజుల క్రితం బహిరంగంగా టేబుల్స్ వేసి, క్యాష్ కౌంటింగ్ మిషన్ లు పెట్టి మరి జూదం ఆడిన ఘటనపై సిపి ఆగ్రహం ఇంకా తగ్గక ముందే, ఇప్పుడు మళ్లీ అదే భీమిలి లో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించటం భీమిలి పోలీసులకు తలనొప్పిగా మారింది. ఈ సంఘటనపై భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు మాట్లాడుతూ రిసార్ట్ లో గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలు, ముగ్గురు విటులు,ఒక నిర్వాహకురాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు భీమిలిలో ఉన్నటువంటి హోటల్స్ కు,రిసార్ట్స్ కు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని ఆదేశాలిస్తున్నామని, అంతేకాకుండా అన్ని హోటల్స్, రిసార్ట్స్ పై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతున్నామని తెలిపారు. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచారం, పేకాట, కోడిపందాలు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో హోటల్స్ రిసార్ట్స్ పై నిఘా పెంచుతామని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యభిచార గుట్టును రట్టు చేసిన భీమిలి పోలీసులను స్థానికంగా ఉన్నటువంటి ప్రజలు అభినందిస్తున్నారు.

# హిందువుల జీవనంలో వసుదైక కుటుంబం ఉంటుంది



**పద్మనాభం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** హిందువుల జీవన విధానంలోనే ప్రపంచాన్ని వసుదైక కుటుంబం గా భావిస్తుందని ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంత కార్యకారిణి సభ్యులు దువ్వూరు యుగంధర్ అన్నారు. సోమవారం పద్మనాభం మండలం లింగన్నపేట గాయత్రీ మాత ఆలయం ప్రాంగణంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దువ్వూరు యుగంధర్ మాట్లాడుతూ... విశ్వంలో మరీ ఎక్కడా లేనివిధంగా హిందువుల జీవన విధానము సంస్కృతి సంప్రదాయాలు ఉంటాయన్నారు. హిందూ జీవన విధానమే ప్రకృతి ఆరాధనతో ముడిపడి ఉంటుందన్నారు. గాయత్రీ మాత ఆశ్రమం నార్ల రామకృష్ణ మాట్లాడుతూ.. హిందువులు ఇప్పటికైనా మేలుకోకుంటే భారతీయులు తన ఉనికిని కోల్పోతుందన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ కోరుకొండ రామలక్ష్మీ మాట్లాడుతూ... సనాతన ధర్మంలో మహిళలకు విశిష్ట స్థానం ఉందన్నారు. కానీ ఆధునిక సమాజంలోమహిళలు స్వేఛ,సౌందర్యం పేరట విదేశీ అలంకరణలకు మోజుపడి స్వధర్మాన్ని విడిచి సమాజంలో అల్లరి పాలవుతున్నారన్నారు. హిందూ మహిళలు పై అనేక దాడులు జరుగుతున్నాయని వాటిని అర్థం చేసుకొని జాగృతితో ఉండాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఆర్ఎస్ఎస్ సహకార్యవాహ తమ్మన నరసింహారావు, కే రామరాజు, బొత్స సత్యనారాయణ, గెద్ద ప్రసాద్, బూర్ల చిరంజీవి, డి అప్పలరాజు, కేశవ నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు బైక్ ర్యాలీ



**మధురవాడ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 31 నుండి ప్రారంభమయ్యే సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జోన్ అధ్యక్షులు డి అప్పలరాజు కోరారు. మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు కార్యకర్తలు సోమవారం మోటార్ సైకిల్ నిర్వహించారు. కొమ్మాది కూడలి శివశక్తి నగర్ రహదారిలో ఈ ర్యాలీని ప్రారంభించి మధురవాడ చంద్రంపాలెం మిదిలాపురి వుడా కాలనీ, కార్ షెడ్, పీఎం పాలెం మీదుగా కొమ్మాది త్రిశక్తి దేవాలయాల వరకు నినాదాలు చేస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు అధ్యక్షులు డి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు శ్రామికులు చెమటను చిందించి సంపద సృష్టిస్తే ఆ సంపదను గుత్త పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగించి సామాన్యుల గొంతు కోస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా కార్మికులకు ఉన్న చట్టాలను తీసివేసి గుత్త పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చదానికి లేబర్ కోడ్స్ తీసుకొచ్చేయండి విమర్శించారు. భవిష్యత్తు లో ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు మహాసభలలో రూపకల్పన జరుగుతుందని తెలియజేశారు. కార్మికులు ప్రజలకు విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 4న జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి రాజ్ కుమార్, ఎస్ రామప్పాడు, జీ కిరణ్, సి హెచ్ శేషుబాబు, కే సురేష్, కే కామేష్, బి అప్పారావు, పీ వరలక్ష్మి,వి గోవింద, ఆర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకల మార్గదర్శకాలు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖప నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఈ నెల 31అలాగే 2026 ఒకటో తేదీ మధ్య నూతన సంవత్సరం రాత్రి వేడుకల సంబంధించి హెూటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలకు సంబంధించి విశాఖ పోలీసులు మార్గదర్శకాలను జారీచేశారు. హెూటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలు, కార్యక్రమాలు,ఈవెంట్స్ నిర్వహించాలనుకుంటే, వారు విశాఖ పోలీసు కమిషనర్ అనుమతి కోసం ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఏపీ పబ్లిక్ సేఫ్టీ (మెజర్స్) ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2013 ప్రకారం, కార్యక్రమ నిర్వాహకులు తమ సంస్థలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లలో రికార్డింగ్ సౌకర్యం ఉన్న సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, పార్కింగ్ ప్రదేశాల్లో కూడా రికార్డింగ్ సౌకర్యం ఉన్న సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ జంక్షన్ వద్ద పోలీస్ టీం ఉంటుందన్నారు. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండవలెనన్నారు.కార్యక్రమ నిర్వాహకులు, నిర్వహణ ప్రదేశంలో ట్రాఫిక్ నిర్వహణ , భద్రత,ప్రవేశం కోసం సరైన సెక్యూరిటీ గార్డులను నియమించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రవేశం ,నిష్క్రమణ ద్వారాలు ఏర్పాటు చేయాలన్నారు.నిర్వాహకులు లేదా ఆర్గనైజర్లు ఈ విషయాలు జాగ్రత్తగా పరిగణించాలని పేర్కొన్నారు. దుస్తులు, నృత్యాలు, చర్యలు, మాటలు అన్నీ సముచితమైన ద ృక్పథంతో ఉండాలన్నారు. ఏటువంటి అశ్లీలత లేదా న్యూడిటీ ఉండకూడదన్నారు.ప్రైవేటు రిసార్టు యాజమాన్యాలు 24/7 ఒక సూపర్వైజర్ లేదా గార్డు ని వారి యొక్క స్విమ్మింగ్ పూల్ వద్ద నియమించి, మద్యం మత్తులో ఉన్న ఎవ్వరినీ కూడా స్విమ్మింగ్ పూల్ లోనికి ప్రవేశించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.శబ్ద స్థాయిలు 45 డెసిబెల్స్ లేదా దాని కంటే తక్కువగా ఉండాలని నిర్ధారించాలన్నారు.కార్యక్రమ నిర్వహకులు, ఈవెంట్ ప్రదేశంలో ఎలాంటి ఆయుధాలను అనుమతించరాదన్నారు. దీనిని పాటించని యెడల నిర్వహుకులపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.కార్యక్రమ నిర్వాహకులు, సామర్థ్యాన్ని మించిపోయే పాస్‌లు,టికెట్లు,కూపన్లు ఇవ్వరాదన్నారు. ఎందుకంటే ఇది చట్టసమ్మతమైన, శాంతియుత పరిస్థితులను కాపాడలేకపోవచ్చున్నారు.కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ స్వేఛగా ప్రవహించడంలో ఎలాంటి అడ్డంకులు లేకపోవడం నిర్ధారించాలన్నారు.ఆర్గనైజర్లు ప్రాంగణంలో శాంతియుత వాతావరణం, క్రమబద్ధతను నిర్వహించాలన్నారు.కపుల్‌ల కోసం నిర్వహించే కార్యక్రమాలు , పబ్‌ల, బార్‌లలో మైనర్లను ప్రవేశపెట్టకుండా జాగ్రత్త పడాలన్నారు.కార్యక్రమాల నిర్వాహకులకు కఠినంగా హెచ్చరించబడిందని, ఎలాంటి వ్యక్తికి మాదకద్రవ్యాలు, నార్కోటిక్ , సైకోట్రోపిక్ పదార్థాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వరాదన్నారు. నిర్వాహకులు ఈ విషయాన్ని అడ్డుకోవడంలో విఫలమైతే, వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయన్నారు.డ్రగ్స్ రహస్యంగా అమ్మబడే పార్కింగ్ ప్రాంతాలు ఇతర ప్రదేశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.నిర్వాహకులు ప్రాంగణంలో వ్యవస్థీక ృత పార్కింగ్, ప్రవేశ-నిష్క్రమణ ద్వారాల ముందు ట్రాఫిక్ నిర్వహణ కోసం సరిపడిన సంఖ్యలో భద్రతా గార్డులను నియమించాలన్నారు.నిర్వాహకులు ఎక్సైజ్ విభాగం అనుమతించిన సమయానికి మించి మద్యం అందించకూడదని తెలిపారు.మద్యం సేవించి ఉన్న కస్టమర్లను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరడానికి డ్రైవర్లు,క్యాబ్‌లను అందించే అవసరమైన ఏర్పాట్లు చేయడం. పబ్‌లు,బార్‌ల నిర్వహకుల బాధ్యత అని చెప్పారు.ఏ విధమైన మందుగుండు సామాగ్రి ప్రదర్శించడం లేదా ఉపయోగించడం చేయరాదన్నారు.అగ్నిమాపక సిబ్బంది లేదా అధికారులు ఇచ్చిన సూచనలను తప్పకుండా అనుసరించాలన్నారు.చైన్ స్నాచర్లు మీ చుట్టుపక్కలు ఉండవచ్చును కనుక మీ యొక్క విలువైన వస్తువులు, బ్యాగులు, జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.నోవోటేల్ హెూటల్ జంక్షన్, ఆర్కె బీచ్, భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో "శక్తి-టీమ్స్" లను ఏర్పర్చినట్లు పేర్కొన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే, సంబంధిత "శక్తి-టీమ్స్" లను సంప్రదించాలన్నారు.క్రింది సూచనలను స్టార్ హెూటల్స్, పబ్‌లు, క్లబ్‌లు, బార్లు , రెస్టారెంట్లు ప్రవేశ ద్వారం, నిష్క్రమణల వద్ద ప్రదర్శించాలన్నారు.మద్యం తాగి వాహనం నడపడం మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం నేరం అన్నారు.అనుమతించబడిన మద్యం పరిమితి మేరకు రక్తంలో 30 మి.గ్రా/100 మి.లీ లేదా దాని కంటే తక్కువ (30 మైక్రోగ్రామ్/100 మి.లీ). బ్రెత్ అనలైజర్ ద్వారా రికార్డ్ చేసినప్పుడు ఇంతకంటే ఎక్కువ ఉంటే, ఇది చట్ట ఉల్లంఘన అవుతుందన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు నిర్ధారితమైతే, పోలీసులు కేసు నమోదు చేస్తారన్నారు.ఆ పరిస్థితిలో, మీతో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తి ఉంటే, అతను కూడా బ్రెత్ టెస్ట్ చేయించుకోవాలన్నారు. మైనర్‌లు వాహనాన్ని నడపకూడదన్నారు. ఈ విషయంలో వాహన యజమానులపై బాధ్యత అన్నారు. శబ్ద కాలుష్యాన్ని నివారించాలన్నారు.వాహనాలను అధిక వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్, ప్రజా ప్రదేశాల్లో రేసింగ్ చేయడం కూడా మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 183, 184 ప్రకారం శిక్షార్హం. "డిజిగ్నేటెడ్ డ్రైవర్" అనే సదుపాయాన్ని వినియోగదారులకు వివరించి, వారికి కనిపించే ప్రధాన ప్రదేశాల్లో ప్రదర్శించాలన్నారు. ఈ విధానం ప్రకారం, డ్రైవర్ రోజంతా మద్యం సేవించకుండా సహ-ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లాలన్నారు. ఇది వారి భద్రత కోసం అవసరమైన చర్యగా అమలు చేయాలన్నారు.నగరంలో గల అన్ని లాడ్జీల, హెూటళ్లు, రిసార్టులు యందు, హెూం స్టే లు, పార్టీ హాలు లు, క్లబ్బులు, పబ్బులు, పార్కులు, బీచ్ లు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సేవించే నిర్మానుష్య ప్రాంతాల యందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.నగరంలో గల పాత డ్రగ్ పెడ్లర్ల పై, డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్న అనుమానిత వ్యక్తులపై పూర్తి నిఘా ఉంటుందన్నారు.బస్సు స్టాండ్లు, ఎయిర్పోర్ట్ లు, రైలు స్టేషన్లు, హైవే లు, చెక్ పోస్టు, నగర సరిహద్దుల వద్ద, జనసమ్మర్ధ ప్రాంతాలలో నిత్యం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.డ్రగ్స్ తో సంబందముతో ఎన్ డి పి ఎస్ కేసు నమోదు కావడం జరిగితే సదరు నిందితులకు నాన్ బైలబుల్, కఠిన కారాగార శిక్షలతో పాటుగా, పెద్ద మొత్తం లో జరిమానాలు ఉంటాయని వెల్లడించారు.నూతన సంవత్సరం కార్యక్రమ నిర్వాహకులు తప్పనిసరిగా నో డ్రగ్స్, నో స్మోకింగ్ బోర్డులను కార్యక్రమం నిర్వహించే ఆవరణలో ఏర్పాటు చేయాలన్నారు.డిసెంబర్ 31 న నగరంలో పోలీసులు, ఈగల్ టీంలు కలిసి స్పెషల్ ఎనోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.నగరంలో ఎక్కడైనా డ్రగ్స్ ఉన్నట్లు లేదా డ్రగ్స్ సేవిస్తునట్లు అనుమానం కలిగితే నగర పోలీసు కమిషనర్ ఫోన్ నెంబర్ 7995095799 కు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నం- 1972 కు లేదా ఎన్.సి.బి మానస్ హెల్ప్ లైన్ నం- 1933 కు తెలియజేయాలని తెలిపారు. వివరాలు తెలిపిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో గల ట్రాఫిక్ నిబంధనలు..




నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా సురక్షితముగా ,ఆనందోత్సహలతో జరుపుకుంటూ ఈ క్రింది తెలిపిన ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.వేమన మందిరం నుండి డి ఎల్ ఓ జంక్షన్ వరుకు గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై వాహనదారుల భద్రత దృష్ట్యా 31న ది రాత్రి 8 గంటల నుండి జనవరి ఒకటిన తెల్లవారుఝామున 5 గంటల వరకు వాహనములు, పాదచారుల రాకపోకలు అనుమతించబడవన్నారు.ఒకటో తేదిన సంపత్ వినాయక గుడి వద్ద వాహనములకు పూజ జరిపించుకొనువారు వారి యొక్క వాహనములను గోటీ సన్స్ నుండి కళామందిర్ వరకు రోడ్డుకి ఎడమ వైపున వాహన రాకపోకలకు ఆటంకము కలుగ కుండా ఒకే ఒక వరుసలో పార్కింగ్ చేసుకొనవలెనని అన్నారు. అదేవిధముగా రోడ్డుకు కుడి వైపున జి.వి.యం.సి కమీషనర్ బంగ్లా నుండి వేమన మందిరం వరకు ఒకే ఒక వరుసలో పార్కింగ్ చేసుకొనవలెనని చెప్పారు. గుడి ముందు వాహన పూజలు అనుమతింపబడవున్నారు.పార్క్ హెూటల్ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు 31న రాత్రి 8గంటల నుండి తేది జనవరి ఒకటిన తెల్లవారుఝామున 5 గంటల వరకు ఎలాంటి వాహనాల రాకపోకలు, పార్కింగ్ చేయుటకు అనుమతించబడవన్నారు. రాత్రి 8 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు బీఆర్ టి ఎస్ రోడ్ హనుమంతవాక నుండి అడవివరం జంక్షన్, గోశాల జంక్షన్ నుండి వేపగుంట జంక్షన్, పెందుర్తి జంక్షన్ నుండి ఎన్ ఏ డి జంక్షన్ మీదుగా కాన్వెంట్ జంక్షన్ వరకు మధ్య లైను మూసివేయబడునని పేర్కొన్నారు. అత్యవసర వాహనాలు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డు గుండా ప్రయాణించవలెనని చెప్పారు. వాహనదారుల భద్రత దృష్ట్యా రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మద్దిలపాలెం జంక్షన్ నుండి రామాటాకీస్ వరకు ఉన్న బి ఆర్ టి ఎస్ రోడ్ మధ్య లైను , ఆర్ టి ఎస్ కాంప్లెక్స్ వద్ద ఉన్న అండర్ పాస్ మూసివేయబడునని వెల్లడించారు. బీచ్ సందర్శకులు తమ వాహనములను సి ఆర్ రెడ్డి జంక్షన్, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ వైపు నుండి వచ్చు వాహనదారులు వారి వాహనములను ఏ పి ఐఐ సి గ్రౌండ్ లోను తమ వాహనములను పార్క్ చేసుకొనవలెనని చెప్పారు.కలెక్టర్ ఆఫీస్, కోస్టల్ బాటరీ, నౌరోజీ రోడ్, పందిమెట్ట వైపు నుండి వచ్చు వాహనదారులు వారి వాహనములను గోకుల్ పార్క్, సీ పెరల్ 1,2 అలాగే 3 వ పార్కింగ్ ప్రదేశంలలో పార్క్ చేసుకొనవలెనని పేర్కొన్నారు.సిరిపురం, పార్క్ హెూటల్ వైపు నుండి వచ్చు వాహనచోదకులు తమ వాహనాలను ఆంధ్ర యూనివర్సిటీ ఎక్సిబిషన్ గ్రౌండ్ లోను, డచ్ హౌస్ అపార్ట్మెంట్స్ ముందు గల జివి ఎం సి పార్క్ నందు పార్కు చేసుకొని బీచ్ రోడ్డు లోకి రావలెనని అన్నారు.సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులు నిబంధనలు ప్రకారం సరియైన సమయానికే కార్యక్రమాలు ముగించాలన్నారు. వాహనాలను సక్రమంగా పార్కింగు చేయుటకుగాను స్థలమును కేటాయించి అదనపు సెక్యూరిటీ సిబ్బందిని వాడవలెనన్నారు. వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదన్నారు. ప్రతీ జంక్షన్ వద్ద పోలీస్ టీం ఉంటుందని,కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండవలెనన్నారు. మద్యం త్రాగి వాహనములు నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే వారిపై ఆల్కో మీటర్లతో ప్రత్యేక డ్రైవ్లు 31న రాత్రి 8 గంటల నుండి తేది జనవరి ఒకటిన తెల్లవారుఝామున 5 గంటల వరకు నిర్వహించబడునని అటువంటి సంఘటనల్లో వారి వాహనాన్ని సీజ్ చేసుకొని నిందితులను డ్రంకెన్ డ్రైవ్ నేరం కింద కేసులు బుక్ చేసి సంబంధిత కోర్టులలో హాజరు పెట్టబడునని పేర్కొన్నారు.ఆకతాయిలను, మితిమీరి ప్రవర్తించే వారిపై, రోడ్లపై చిందులు తొక్కే మందుబాబులపై టౌన్ న్యూసేన్సు కేసులు ల్, బహిరంగంగా మద్యం సేవించేవారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసి తగు చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఇష్టానుసారంగాను మద్యం సేవించి వాహనాలను నడిపేవారిని చిత్రీకరించేందుకు బాడీ వార్న్ కెమెరాలను, వీడియో కెమెరాలను ఉపయోగించి, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని అన్నారు.ద్విచక్ర వాహనం పై ముగ్గురు ప్రయాణించడం, మైనర్ లు వాహనాలు నడపడం, వాహనాలను అతి వేగంగా నడపడం, సైలెన్సర్ తీసి, హారన్స్ అదే పనిగా మ్రోగించిశబ్ద కాలుష్యం చేసే వాహనములను, రాంగ్ రూటులలో డ్రైవ్ చేయడం, వాహనం పై విన్యాసాలు చేయడం, జిగ్ జాగ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం, రాంగ్ పార్కింగ్ చెయ్యడం, బైక్ రైడర్ , బైక్ వేనుకకూర్చున్న వ్యక్తి (పిలియన్ రైడర్) హెల్మెట్ ధరించకుండా ఉన్నా, ట్రాఫిక్ సిగ్నల్స్ అతిక్రమించడం మొదలైన చర్యలను నిరోధించడానికి ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి అటువంటి వారి యొక్క వాహనములను సీజ్ చేసి, వారి డ్రైవింగ్ లైసెన్సు లను రద్దు చేసి, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనములు ఇచ్చిన యెడల పిల్లల పైన వాహన యజమానుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని అన్నారు.హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిళ్ళపై ప్రయాణించడం ప్రమాదం, నేరం అన్నారు. కావున అటువంటి వారిపై కేసులను నమోదు చేయబడునని చెప్పారు.

## ఉపాధ్యాయుడు రాజగోపాల్ కు సివి రామన్, మేడం క్యూరీ ప్రతిభా పురస్కారం

**- అభినందించిన పలువురు ప్రముఖులు**



**నర్సీపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు చెందిన ఉపాధ్యాయుడు ఏ వి రాజగోపాల్ తన ప్రతిభతో సివి రామన్- మేడం క్యూరీ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, జన జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, మాజీ శాసనమండల సభ్యులు కేఎస్ లక్ష్మణరావు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలలో ఉత్తమ సేవలందించిన 30 మంది భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, అధ్యాపకులకు గుంటూరులో సివి రామన్ మేడమ్ క్యూరీ ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ పురస్కారం అందుకున్న రాజగోపాల్ మండలంలోని చెట్టుపల్లి జడ్పీ హైస్కూల్ లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. రాజగోపాల్ గడచిన రెండు దశాబ్దాలుగా అనేక స్థాయిలలో జరిగిన వివిధ రకాల సైన్స్ పోటీలకు విద్యార్థులకు శిక్షణ నిచ్చి ఉన్నత స్థానాలలో నిలిపి మార్గదర్శకంగా నిలిచారు. ఈయన తన క ృషితో రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు సాధించినందుకు గాను, ఈ ప్రతిభా పురస్కారం అందజేశారు . ఈ సందరరేగా పలువురు పట్టణ ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయునికి అవార్డు రావడం పట్ల పాఠశాల కమిటీ చైర్మన్ పి ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని సరోజినీ, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా రాజగోపాల్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, రాబోయే రోజుల్లో కూడా విజ్ఞాన శాస్త్ర అభివ ృద్ధికి నిర్విరామ క ృషి చేస్తానని తెలిపారు.

## సనాతన ధర్మంతోనే సమాజ శ్రేయస్సు

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ - హిందువులు ఉన్న ఏకైక దేశం భారత్ : శ్రీనివాసనంద సరస్వతి స్వామీజీ**



**అచ్యుతాపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు హిందువులంతా సంఘటితం కావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. మండల కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శ్రీనివాసనంద సరస్వతి స్వామీజీ, పివిఎన్ మాధవ్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజలన చేసి గోమాతలకు పూజ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం, సనాతన ధర్మ పరిర క్షణ కోసం హిందువులంతా ఏకతాటిపై నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్వామి వివేకానంద హిందూ ధర్మ గొప్పతనం కోసం అప్పట్లోనే విదేశీయులతో పోరాడారన్నారు. అలాగే, భారతీయ సంస్క ృతిని ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాలనుంచే సనాతన ధర్మం ప్రారంభమైందన్నారు. ఈ ధర్మానికి ప్రతి రూపమే నేడు జరుగుతున్న ఈ హిందూ సమ్మేళనమని వ్యాఖ్యా నింతచారు. ముఖ్యంగా సనాతన ధర్మాన్ని త్రికరణశుద్ధిగా పాటిస్తేనే ధర్మం వర్ధిల్లుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన, మంచి విధానాలను అలవరుచుకోవాలని హిత పలికారు. బాలికలు చేసిన భరతనాట్యం, కోలాటం ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో హిందూ బాంధవులు, సంఘ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించడం తో కలెక్టర్‌కు సన్మానం



**పలాస, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** రైతులకు సాగునీరు అందించడంతో కలెక్టర్ కు సన్మానించారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలాస ప్రాంత నీటి సంఘం అధ్యక్షుడు గౌనప నిరంజన్ తో పాటు రైతులకు కలిసి సోమవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండల్కర్ కు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షుడు నిరంజన్ మాట్లాడుతూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి మేరకు ఖరీఫ్ సీజన్ లో శివారు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించినందుకు కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి సమావేశంలో శివారు భూములకు సాగునీరు అందించాలని వంశధార అధికారులకు ఆదేశించడమే కాకుండా పర్యవేక్షణ చేస్తూ సాగు నీరు అందించే విషయంలో రైతులకు ఎంతో మేలు చేశారని ఆయనను కొనియాడారు.కలెక్టర్ కు సన్మానించిన వారిలో బూరెల కృష్ణంరాజు,నీటి సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాలు పారదర్శకంగా జరగాలి

**- రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు**

**- వ్యవసాయ శాఖ ఎ.డి.ఎ రామారావు**



**పలాస, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఎరువుల విక్రయాలు పారదర్శకంగా జరగాలని అలా కాకుండా రైతుల నుండి ఫిర్యాదులు వస్తే అమ్మకం దారులపై చర్యలు తీసుకోవడం తప్పదని వ్యవసాయ శాఖ ఎ.డి.ఎ ఎం రామారావు హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండల్కర్ ఆదేశాల మేరకు పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో గల ఎరువుల దుకాణాలను సోమవారం వ్యవసాయ శాఖ ఏడిఏ ఎం రామారావు, పలాస వ్యవసాయ శాఖ ఏవో పోలారావు వేరువేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎవరైనా బ్లాక్ చేసినట్లు తమకు ఫిర్యాదులు వస్తే తగిన చర్యలు తీసుకోవడం తప్పదని స్పష్టం చేశారు. అలాగే ఎరువులను అధిక ధరలకు అమ్మకాలు చేయవద్దని వ్యాపారులకు సూచించారు.ప్రతిరోజు ఎరువుల వివరాలు తమకు తెలియజేయాలని, ప్రతిరోజు విక్రయాలు,ఎన్ని టన్నులు వచ్చింది,ఎన్ని టన్నులు నిల్వ ఉంది అనే వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. దుకాణాల్లో ఉన్న ఎరువులు నిల్వలను జిల్లా ఉన్నతాధికారులకు తాము సమాచారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రపురం గ్రామాన్ని నూతన పంచాయతీగా చేయాలని స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు

**అచ్చుతాపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో నరేంద్రపురం గ్రామాన్ని మల్లవరం పంచాయతీ నుంచి విడదీసి నూతన పంచాయతీగా రూపొందాలని గ్రామ ప్రజలు స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశారు

## రణస్థలం ఐసిడిఎస్ పరిధిలో 22 మంది ప్రధాన అంగన్వాడి కార్యకర్తలు

**- ఉత్తర్వులు అందించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ పరిధిలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు గా విధులు నిర్వహిస్తున్న 22 మందికి ప్రధాన అంగన్వాడీ కార్యకర్తలుగా స్థాయిని పెంచుతూ ఉత్తర్వులు వచ్చాయి. ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) సోమవారం ఉదయం వారికి నియామకపత్రాలు అందజేశారు. ఏళ్లనాటి తమ కలను నెరవేర్చినందుకు వారంతా ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీలో వారసత్వం లేదు

**- అటల్ స్మృతి సమ్మేళనం సమావేశం లో జిల్లా అధ్యక్షులు సిరిపురం**



**కొత్తూరు, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ పాతపట్నం నియోజకవర్గం స్థాయి అటల్ స్మృతి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం లో భారత దేశాన్ని విశ్వ గురువుగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మద్దత్తు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం లో అమలు చేస్తున్న పథకాలు అన్ని కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం తో నడుస్తున్నాయని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.గుజరాత్ లో ప్రజల జీవనానికి అవసరమైన పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.భారతీయ జనతా పార్టీలో వ్యక్తి ముఖ్యం కాదని పార్టీ నిర్ణయమే శిరోధార్యామణి అన్నారు. పార్టీ అభివృద్ధి చేసే భాగంగా భారత రత్న అటల్ బీహారీ వాజ్ పేయ్ విగ్రహాలను రాష్ట్రంలో 20 జిల్లా కేంద్రాలలో యన్ డి ఏ కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో అటల్ బీహారీ వాజ్ పేయ్ విగ్రహాలు ఆవిష్కరణ చేపట్టడం జరిగిందని, అన్నారు. భవిష్యత్తు లో నియోజకవర్గం కేంద్రాలలో ఆవిష్కరణ చేయాలనీ అధి ష్టానం నిర్ణయించడం జరిగిందన్నారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాలుగు కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. మన ఊరు మన జెండా, జనతా వారధి , చేరువ, మన్ కీ బాత్ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మన ఊరు మనజెండా కార్యక్రమం లో ప్రతి ఇంటి పై జెండా ఎగురవేయడం , గ్రామం లో స్కానర్ ఏర్పాటు చేసి స్కాన్ చేస్తే కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలుస్తాయని, జనతా వార్ లో జిల్లా కేంద్రంలో ప్రజా పిర్యాదుల విభాగం లో నాలుగు పార్టీ సభ్యులు ఉంటారని పార్టీ కి సంబంధించిన పిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూస్తారని అన్నారు.చేరువ లో కూడా కూడా పరిశీలిస్తారని అన్నారు. మన్ కీ బాత్ లో ప్రధాని మనసు లో మాట ను విద్యార్థుల తో పంచు కోడానికి పాఠశాలలు, కళాశాలలు పలుసంస్థల లో విధిగా అమలు చేస్తామన్నారు , సమావేసానికి మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పైడి సింధూర పార్టీ అభివృద్ధి కోసం ఎటువంటి చర్యలు తీసుకోవలో వివరించారు. సలాన రాఘవరావు , పడాల షణ్ముఖరావు , కాపల దమయంతి , మండా రామ్మూర్తి, వి ప్రసాదరావు, నరసింహామూర్తి జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## ఎం.అలమండలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**దేవరాపల్లి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఎం.అలమండ సర్పంచ్ దాడి జగన్నాథరావు (జగన్) అన్నారు. సోమవారం గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను పరిశుద్ధ్య సిబ్బంది, ప్రైవేట్ వర్కర్లతో తొలగించారు. మురుగునీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామం అంతటా వీధులను శుభ్రపరిచే పనులతో పాటు రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ జగన్ కోరారు.

## ముందస్తు అరెస్టులు అన్యాయం

**– సిపిఐ పాయకరావుపేట మండల కార్యదర్శి వెలుగుల అర్జున రావు**



**పాయకరావుపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** సిపిఎం నేత అప్పలరాజును పి.డి.చట్టం ఉపయోగించి అరెస్టు చేయడం అన్యాయం అని, అప్పలరాజు ను భేషరతుగా విడుదల చేయాలి అని వామపక్ష పార్టీలు ఈ రోజు ఎస్. రాయవరం, నక్కపల్లి మండలాలు బంద్ కు పిలుపునిచ్చారు. ఈ బంద్ కు సంఘీభావం తెలియజేయడానికి వెళ్తున్న సిపిఐ పాయకరావుపేట మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావును పాయకరావుపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అర్జున రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పై పోరాడుతున్న నాయకులను పి.డి.చట్టం ప్రకారం అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. సిపియం నేత అప్పలరాజు పై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేసేందుకే పి.డి.చట్టాన్ని ఉపయోగించారు అని అన్నారు. అలాగే ఏపీ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా కార్యదర్శి బూసి పరమేశ్వరిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

## తట్టబంద పంచాయతీ విభజనపై కుదరని ఏక అభిప్రాయం

**– తీర్మానం పై చేతులెత్తేసిన మండల పరిషత్ అధికారులు**



**రావికమతం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద పంచాయతీ విభజనపై సోమవారం నిర్వహించిన గ్రామ సభ ఏకాభిప్రాయానికి రాకపోవడంతో విభజన తీర్మానంపై అధికారులు చేతులెత్తేశారు. ఈ పంచాయతీకి చెందిన నాలుగు శివారు గ్రామాలు ను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి కి ఈ నెల 15 న ఒక వర్గం ప్రతిపాదన తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీనిపై నిర్వహించిన గ్రామసభ ఏకాభిప్రాయం కుదరకపోగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పంచాయతీ కార్యదర్శి విజయ విభజనపై ఎటువంటి నిర?యం తీసుకోలేదు. అనంతరం విభజన పంచాయతీ మండల పరిషత్ కు చేరుకుంది ఒక వర్గం పంచాయతీ విభజించాలని, మరొక వర్గం విభజనకు వ్యతిరేకంగా ఎండిఓ కు ఫిర్యాదు చేశారు. శాంతి భద్రతలు ద ృష్ట్యా ఈ సమస్యకు చెక్ పెట్టే ఉద్దేశంతో పంచాయతీ కార్యదర్శి డిప్యూటీ ఎండిఓ శ్రీనివాసరావు ఈనెల 26న తట్టబంద సచివాలయం లో పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేశారు. విభజన గ్రామస్తుల ఆమోదం లేకుండా పాలకవర్గం తీర్మానం చేయకూడదని ఈ సందర్భంగా సింబోతు నాయుడు తదితరులు సచివాలయం వద్ద నిరసన తెలిపిన విషయం కూడా తెలిసిందే. ఈ సమస్య ముగింపుకు సోమవారం మరొకరు తట్టబంద లో గ్రామసభ ఏర్పాటు చేశారు. దీనికి విభజన గ్రామానికి చెందిన ప్రజలు భారీగా తరలివచ్చారు.. దీంతో శాంతి భద్రతలకు ఎటువంటి విఘతాం కలగకుండా రావికమతం కొత్తకోట ఎస్సైలు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామసభ నిర్వహణకు డిప్యూటీ ఎండిఓ శ్రీనివాసరావు, మండల పరిషత్ ఏవో సీతారామస్వామి, పంచాయతీ కార్యదర్శి విజయలు హాజరై ప్రజల అభిప్రాయ సేకరణ కు పిలుపునిచ్చారు. ముందు జాగ్రత్త చర్యగా ఇరు వర్గాల నుంచి కొంతమంది ప్రతినిధులను కార్యాలయంలోకి ఆహ్వానించి అభిప్రాయాలు సేకరించారు. దీనిలో కూడా స్పష్టమైన అభిప్రాయం కుదరలేదు. దీంతో ఈరోజు నిర్వహించిన గ్రామసభ వివరాలు ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఉన్నతాధికారులకు పంపుతామని నిర?యం వారిదేనని డిప్యూటీ ఎండిఓ తదితరులు ప్రకటించి సమావేశాన్ని ముగించారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**– కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీఐ షేక్ గఫూర్**



**నర్సీపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర నేత ృత్వంలో సోమవారం నర్సీపట్నం జెడ్ పి హై స్కూల్ (మెయిన్)లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంచడంతో పాటు మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఎంఈఓ1 తలుపులు మాట్లాడుతూ, విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో ముందుకు రావడం శుభపరిణామమన్నారు. జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ, విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమని అన్నారు. పదో తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ సమయంలో సరైన మార్గదర్శకత్వం, అవసరమైన స్టడీ మెటీరియల్ అందితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న విద్యా కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, లీగర్ సెల్ అలివేలు మంగ, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మునగపాక లో వేసిన లే అవుట్ లకు అనుమతులు లేవు




**మునగపాక, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో సబ్ స్టేషన్ ఎదురుగా ప్రపోజ్డ్ ఫర్, ఉడ లేఅవుట్ అని బోర్డు పెట్టి యున్నారు. సదరు లే అవుట్ కు ప్రస్తుతం ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేనందున గ్రామ పంచాయతీ మునగపాక వారు సదరు బోర్డుల ను తొలగించడం జరిగినది. ప్రజలు ప్లాట్ కొనుగోలు చేసే ముందు వి ఎం ఆర్ డి ఏ నుండి అనుమతి పొందిన లే అవుట్లలో మాత్రమే కొనుగోలు చేసుకోవాలి. లేని యెడల వారు నష్టపోవడం జరుగుతుంది. వారికి గ్రామ పంచాయతీ నుండి ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు ఇవ్వబడవు. ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించబడవు.

## అప్పలరాజుపై పిడి యాక్ట్ కేసు వెంటనే రద్దు చేయాలి

**– దేవరాపల్లిలో సిపిఎం నిరసన**




**దేవరాపల్లి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలోని రాజయ్య పేట లో నిర్మిస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ పెట్టడం వల్ల నష్టం జరుగుతుందని, వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు పై 'పి డి యాక్ట్' కేసు ఎత్తివేయాలి సిపిఎం మండల కార్యదర్శి బి టి దొర డిమాండ్ సోమవారం దేవరాపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం దొర మాట్లాడుతూ అప్పలరాజు పై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ నక్కపల్లి మండలంలో ప్రశాంతంగా బంద్ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టు చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని, అప్పలరాజు పై పీడీ యాక్ట్ కేసు తొలగించాలన్నారు. రాజయ్యపేటలో మత్స్యకారులు జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజలని ఇబ్బంది పెట్టే రకంగా ఉన్నాయన్నారు. ప్రజల వద్ద నుండి ప్రభుత్వం భూసేకరణ చేసినప్పుడు ప్రజల మెజారిటీ అభిప్రాయాన్ని ప్రభుత్వం అంగీకరించాలని లేని యెడల ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ నాగేశ్వరరావు, కాదల రాము, పంది మహాలక్ష్మి నాయుడు, పంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కేలం చంద్రశేఖర్



**అనకాపల్లి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:** పదవ అదనపు అనకాపల్లి జిల్లా సెషన్స్ జడ్జ్ కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది కేలం చంద్రశేఖర్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సివిల్, క్రిమినల్ కేసుల నిర్వహణలో 22 ఏళ్ల పాటు సుదీర్ఘ అనుభవమున్న కేలం చంద్రశేఖర్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించడం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## అప్పల రాజుపై అక్రమంగా పెట్టిన పీడి చట్టం వెంటనే ఉపసంహరించుకోవాలి

### : సిపిఎం



**డుంబ్రిగుడ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** నిరంతరం ప్రజలకోసం పనిచేస్తున్న అప్పలరాజుపై పెట్టిన పిడి యాక్ట్ కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ బి పోతురాజు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు అప్పలరాజని ,అతనిపై కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా పీడి చట్టం ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించడం దుర్మార్గమన్నారు. భూములు కోల్పోతున్న పేద రైతులు ,దళిత ,గిరిజన బలహీన వర్గాల వారి కోసం పోరాడుతున్న నాయకుడు అప్పల రాజన్నారు. అరాచ శక్తులు పాల్పడుతున్న గూండాలు, దొంగలు, మాదక ద్రవ్య నేరస్తులు, స్మగ్లర్లు, భూకబ్జాదారులను పీడిచట్టం పెట్టకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ప్రజా నాయకుడిని ఈ చట్టం ఉపయోగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం పునరాలోచించి అప్పలరాజు పై పెట్టిన పీడి చట్టం ఉపసరించుకోని ఆయనకు బేసరత్తుకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో పేద ప్రజలంతా ఏకమై భారీ ఎత్తున కూటమి ప్రభుత్వంపై ఉద్యమించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## సీపీఫ్ ఆధ్వర్యంలో ఆదివాసి సాంస్కృతిక ఆహార ఉత్సవం



**డుంబ్రిగుడ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని లక్క గ్రామంలో సిపీఫ్ ఆధ్వర్యంలో ఆదివాసి సాంస్కృతిక ఆహార ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుంట గన్నెల, లైగండ మరియు కుజబంగి గ్రామ పంచాయతీల నుండి మొత్తం 40 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా సుస్థిర జీవనోపాధి పద్ధతులను ప్రోత్సహించడానికి సి పి ఎఫ్ సంస్థ వర్మీకంపోస్ట్ షెడ్ల నిర్వహణ కోసం ఆకుపచ్చ వస్త్రాన్ని మరియు వర్మీకంపోస్ట్ సంచులను పంపిణీ చేసింది.ఈ కార్యక్రమంలో అసంస్థ పాడేరు ఆఫీసర్ పి లక్ష్మణరావు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కమల, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం శశికుమార్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బి లక్ష్మి , కోఆర్డినేటర్ మాలతి పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్



**అరకులోయ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** అక్రమంగా పోలీసులు అరెస్టు చేసిన సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లో. సురేంద్ర డిమాండ్ చేశారు.స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడుతూ న్యాయం కోసం నక్కపల్లి లో శాంతియుతంగా ఆందోళనకు దిగిన సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అన్యాయంగా అరెస్టు చేసిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథంతో పాటు మరి కొంతమంది సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.అనకాపల్లి జిల్లా సీపీఎం నాయకుడు ఎం. అప్పలరాజుపై అక్రమ పీడీ యాక్ట్ పెట్టీ జైలుకి పంపడాన్ని తప్పుబడుతూ నక్కపల్లిలో సిపిఎం నాయకులు బంద్ కార్యక్రమం చేపడితే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. అప్పలరాజుపై పెట్టిన పీడి యాక్ట్ కేసులను తక్షణమే రద్దు చేసి భేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సిపిఎం పార్టీ నాయకులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి కామ్రేడ్లు చేపట్టిన ఉద్యమాలను అణచి వేయాలనే ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని కిల్లో. సురేంద్ర విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటి కార్యనిర్వాహక సభ్యుడు కిండంగి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కిలో కాఫీ రూ..600లకు కొనుగోలు చెయ్యాలి

### – బెర్రీబొరర్ నష్టపరిహారం కాఫీ రైతులకు చెల్లించాలి




**అరకులోయ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మార్కెట్లలో అరకు కాఫీకి మంచి గిరాకి ఉందని గొప్పగా ప్రకటిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్గానిక్ కాపీ పండిస్తున్న ఆదివాసీ కాఫీ రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్,ఆదివాసీ గిరిజన సంఘం అరకులోయ మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు గెమ్మలి.చిన్నబాబు, బుజ్జిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆదివాసీ రైతులు పండిస్తున్న ఆర్గానిక్ కిలో పార్చ్ మెంట్ కాఫీకి 600 రూపాయలు,కిలో చెర్రీ కాఫీకి 300 రూపాయలు,కిలో పండు కాఫీకి 150 రూపాయల చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బెర్రీ బొరర్ వ్యాధి సోకి తీవ్రంగా నష్టపోయిన ఆదివాసీ కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ ప్రాంతంలో పండిస్తున్న అరకు ఆర్గానిక్ కాఫీకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి గుర్తింపు ఉన్నప్పటికీ కాఫీ పంట పండిస్తున్న ఆదివాసీ రైతులకు మాత్రం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాడేరు ఐటీడీఏ,కాఫీ బోర్డులు సరైన గిట్టుబాటు ధర చెల్లించడం లేదని వారు విమర్శించారు. అరకు ఆర్గానిక్ కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ధర పలుకుతున్నప్పటికీ,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ పార్చ్ మెంట్ కాఫీకి 450 రూపాయలు,చెర్రీ కాఫీకి 270 రూపాయలు,పండు కాఫీకి 70 రూపాయలు వంతున చెల్లిస్తామని ప్రకటించడం సరైన పద్ధతి కాదని వారు పేర్కొన్నారు.ఆదివాసి కాఫీ రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ధరలు గిట్టుబాటు కావడం లేదని వారు వాపోయారు. అరకులోయ మండలంలోని చినలబుడు,చొంపి,గరుడగుడ, పెదలబుడు,కొత్తభల్లుగుడ తదితర గ్రామాల్లో,డుంబ్రిగుడ మండలంలోని పలు గ్రామాల్లోని సుమారు 3 వేల ఎకరాల కాఫీ తోటలకు బెర్రీ బొరర్ వ్యాధి సోకడంతో సుమారు 2000 మంది గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు తెలిపారు.నష్టపోయిన ఆదివాసీ కాఫీ రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడంతో కూటమి ప్రభుత్వం ఎకరానికి 5 వేల రూపాయల వంతున నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ పరిహారం చెల్లించలేదన్నారు. నష్టపరిహారం ఎకరానికి 50 వేల రూపాయలు వంతున చెల్లించాలని డిమాండ్ చేసినప్పటికీ పాలకులు, అధికారులు స్పందించలేదని వారు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం పాడేరు ఐటిడిఏ ద్వారా అందిస్తున్న ప్రోత్సహకాలు ఆదివాసీ కాఫీ రైతులకు అందడం లేదన్నారు. 2023వ సంవత్సరంలో కొత్తగా 10 వేల మంది ఆదివాసి కాఫీ రైతులు 10వేల ఎకరాల్లో కాఫీ నాటుకున్నారని,2024వ సంవత్సరంలో అనుసంధానంగా ఆదివాసీ రైతులు 12 వేల ఎకరాల్లో 12 వేల మంది రైతులు,2025వ సంవత్సరంలో 8 వేల ఎకరాల్లో అనుసంధానంగా పనులు చేశారని వీటికి సంబందించిన ప్రోత్సహక నిధులు నేటికీ జమకాలేదని వారు చెప్పారు. ఒక్కొక్క రైతుకు ఎకరాకు అనుసంధానం పనులకు సంబంధించి ఎకరాకు 9,000రూపాయలు చెల్లించాల్సి ఉందని,మూడు సంవత్సరల ప్రోత్సహక నిధులు సుమారు 2 వేల కోట్ల రూపాయల వరకు మంజూరు చేయాల్సి ఉందని వారు వివరించారు.గతంలో 67 కోట్లు బకాయిల కోసం ఆదివాసీ కాఫీ రైతులు ఐ టీ డి ఏ ఎదుట ఆందోళన చేస్తే రైతుల ఖాతాలో బకాయి సొమ్ములు జమ చేస్తామని చెప్పిన అధికారులు ఇప్పటి వరకు జమ చేయలేదని వారు తెలిపారు. ప్రతిఏటా నిధులు విడుదల అవుతున్నప్పటికీ రైతుల ఖాతాలో జమ కావడం లేదని తక్షణమే ఆదివాసి కాఫీ రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి కాఫీ రైతులతో కలిసి ఆందోళన ఉదృతం చేస్తామని పొద్దు బాలదేవ్,జి.చిన్నబాబు,జి. బుజ్జిబాబు హెచ్చరించారు.

## మెరుగైన సేవలు అందించండి...

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, కత్తిరివానిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నరసన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మినీ అంగన్వాడీ కార్యకర్తల నుండి మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి పొందిన 33 అంగన్వాడీ కార్యకర్తలకు ఉత్తర్వుల కాపీలను అందజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధుల్లో చేరి చిత్తశుద్ధితో పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నూతనంగా నియమకమైన అంగన్వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే మహిళలకు, బాలింతలకు, చిన్నారులకు మంచి సేవలు అందజేయాలని, ఎవరు పట్ల దురుసుగా ప్రవర్తించొద్దని, మీరు అందించే సేవలే మిమ్మల్ని నలుగురిలో గుర్తింపునిస్తాయని కొనియాడారు. కూటమి ప్రభుత్వం మహిళల అభ్యుదయానికి కట్టుబడి ఉందని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లలను తమ సొంత బిడ్డల్లాగా భావించాలని వారికి అమ్మలుగా ఉండి బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తల పైన ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి మినీ అంగన్వాడీ నుండి మెయిన్ అంగన్వాడీ కేంద్రంగా మార్పు చేస్తూ తమ జీవితాలకు వెలుగు నింపిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిసిపిఓ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ట్రేడ్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవాలి

**అరకులోయ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో(ఐటిఐ)పనిచేస్తున్న సిబ్బంది ఆల్ ఇండియా ట్రేడ్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవచ్చని స్థానిక ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఉమాశంకర్ తెలిపారు.స్థానిక ఆర్ ఐ టి ఐ వద్ద ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడుతూ ఆల్ ఇండియా ట్రేడ్ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో అర్హత కలిగిన ఐటిఐ సిబ్బంది ట్రేడ్ పరీక్షలు రాసేందుకు అవకాశం ఉందని ఆయన చెప్పారు.అయితే దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు సంబంధిత ట్రేడ్లలో కనీసం మూడు సంవత్సరాలు పనిచేసి నైపుణ్యం కలిగి ఉండాలన్నారు.2026 సంవత్సరం జూలై నెలలో జరగనున్న ట్రేడ్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.500 రూపాయల రుసుము చెల్లించి స్థానిక ఆర్ఐటిఐ లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.ఐటిఐ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ లో 2019 ప్రవేశాలు పొందిన వారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన చెప్పారు.వచ్చే నెల జనవరి 28వ తేదీలోగా దరఖాస్తులు చేసుకునేందుకు గడువు విధించినట్టు స్థానిక ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ ఉమాశంకర్ తెలిపారు.వివరాల కోసం సంప్రదించవచ్చన్నారు.

## 30 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధం



**మెలియాపుట్టి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** రైతులు ప్రస్తుతం రబీ కాలంలో పండిస్తున్న పంటలకు ముఖ్యంగా మొక్కజొన్న ,వరి ,మరియు సోడి ఇతర పంటలకు అవసరమైన ఎరువులు మెలియాపుట్టి మండల కేంద్రంలో పంపిణీకి సిద్ధం చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి ఎస్ . దాన కర్నుడు తెలిపారు. రైతు సేవా కేంద్రం కరజాడ, పిఏసిఎస్ కోసమాల,శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ మరియు సాయిబాలాజి ట్రేడర్స్ షాపులలో యూరియా 30 టన్నులు సిద్ధముగా ఉన్నాయన్నారు. మెలియాపుట్టి శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ ట్రేడింగ్ కో షాపును మండల వ్యవసాయ శాఖ అధికారి సోమవారం తనిఖీ చేశారు. షాపు యజమానులు అధిక ధరలకి ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే రోజువారి ఎరువుల అమ్మకాలు మరియు లభ్యత వివరాలు, స్టాకు బోర్డు , ఇపోస్ నందు అలాగే స్టాక్ బుక్ లో పొందుపరచాలన్నారు. రైతులు ఎరువుల కొరకు తమ సమీప రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి సందేహాలు ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల్ని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని రైతు సోదరులకు కోరారు.

## యుటిఎఫ్ కాలమానిని ఆవిష్కరణ...



**నరసన్నపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు 2026 క్యాలెండర్, డైరీ లు, పోకెట్ క్యాలెండరులను సోమవారం మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాడ దాలినాయుడు ఆవిష్కరించారు. నరసన్నపేట మండల యుటిఎఫ్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి,జిల్లా గౌరవ అధ్యక్షులు కే వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ దమయంతి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్క అప్పయ్య, ఆర్ జగదీశ్వరరావు, ఏ ఆర్ ఆర్ భూషణ్ రావు, ఎన్ అప్పలనాయుడు, కే ఆదినారాయణ, టి సుధీర్,పి కృష్ణారావు ,పి తిరుమలరావు, పి సత్యనారాయణ, బి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2,850 కోట్ల అమ్మకాలతో భారతదేశంలో అతిపెద్ద సబ్బుల బ్రాండ్‌గా సంతూర్

**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** విప్రో కన్స్యూమర్ కేర్ & లైటింగ్ నుండి సంతూర్, దేశంలో అతిపెద్ద సబ్బు బ్రాండ్‌గా ఎదిగింది, దాదాపు నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న దీర్ఘకాలిక ప్రయాణంలో ఒక నిర్ణాయక మైలురాయిని సాధించింది. ప్రత్యేకమైన చందనం-పసుపు గుణాలతో రూపొందిన ఈ బ్రాండ్‌ను 1985లో బెంగళూరులో చిన్న స్థాయి టెస్ట్ లాంచ్‌గా ప్రారంభించి, 1986లో దేశవ్యాప్తంగా విడుదల చేశారు. నేడు సంతూర్ 2,850 కోట్ల విలువైన వ్యక్తిగత శుభ్రత ఉత్పత్తుల దిగ్గజంగా ఎదిగింది. గత 12 నెలల కంపెనీ ఇన్వాయిస్ చేసిన అమ్మకాల (IND AS) ఆధారంగా, ఇది ప్రస్తుతం భారతదేశంలో అతిపెద్ద సబ్బు బ్రాండ్‌గా నిలిచింది. సంతూర్ సాధారణ భారత మహిళకు "యువతను కాపాడే చర్మం" అనే అనుభూతిని ప్రతినిధిగా ముందుకు తీసుకువచ్చింది. ఈ భావన ఐకానిక్ 'సంతూర్ మామ్' రూపంలో సజీవమైంది. కాలక్రమేణా మహిళల ఆశలు, వారు సమతుల్యంగా నిర్వర్తించే విభిన్న పాత్రలను ప్రతిబింబించేలా ఈ కథనం రూపాంతరం చెందుతూ నిరంతరం కొనసాగిందిదీంతో వినియోగదారులతో బలమైన అనుబంధం ఏర్పడింది. సంవత్సరాలుగా ఈ బ్రాండ్ ఉత్పత్తి పనితీరు మరియు ప్యాకేజింగ్‌ను నిరంతరం మెరుగుపరుస్తూ, తన ప్రత్యేక తేజోవంతమైన నారింజ రంగుతో సంతూర్‌కు స్పష్టమైన గుర్తింపును కల్పించింది. బలమైన ఆపరేషనల్ అమలు మరియు కీలక మార్కెట్లలో అగ్రస్థానాన్ని సాధించాలనే కేంద్రీకృత దృష్టిపైనే సంతూర్ ప్రయాణం నిర్మితమైంది.

## భారతీయ జనతా పార్టీ లో ముమ్మర చేరికలు



**కొత్తూరు, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు సమక్షంలో సోమవారం మండలం లోని నీలకంఠ పురం, సిర్సువాడ, మదనాపురం గ్రామాలనుండి పెద్ద ఎత్తున బిజెపి లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా వేసి పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. నీలకంఠ పురం గ్రామాకి చెందిన వైసీపీ కి చెందిన పలువురు బీజేపీ కండువా వేశారు. వైసీపీ నేత మటం పూర్వ అనుచరులు కావడం విశేషం. అదేవిధంగా మదనాపురంగ్రామంలో దేశం, వైసీపీ పార్టీ లకు చెందిన 20కుటుంబాల వారు బిజెపి కండువా కప్పుకొన్నారు. అదేవిధంగా సిర్సువాడ లో పలువురు చేరడం గమనార్హం. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరిపురం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేరిన వారికీ ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పార్టీ జిల్లా మండల నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తల కష్ట సుఖాల్లో నాయకత్వం అండగా ఉంటుందని , ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి పోటీ చేస్తుందని ఐతే ఏ ప్రతిపదికన పోటీ చేస్తుందో నిర్ణయం అధిష్ఠానం చూసుకొంటుందని అన్నారు. మండల , నియోజకవర్గం, జిల్లా ప్రతిపదికన పోటీ చేస్తుందో త్వరలో తెలుస్తుందని అన్నారు. కార్యక్రమం లో బూరాడ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి నీలం నాయుడు, మండా రాంమూర్తి, వి ప్రసాదరావు, సిహెచ్ నరసింహ మూర్తి, కె దమయంతి, జిల్లా పదాధి కారులు పాల్గొన్నారు.

## శక్తి టీం 1 ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం..



**శ్రీకాకుళం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని కోటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో శక్తి టీం 1 ఆధ్వర్యంలో సోమవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా బాలిక భద్రత, సంరక్షణ చట్టాల గురించి శక్తి టీమ్1 ఇన్చార్జ్ ఏ ఎస్ ఐ అరుణ కుమారి వివరించారు. ఇటీవల పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల భక్తులకు అవగాహన కల్పించారు. మహిళలందరూ తప్పనిసరిగా శక్తి అప్పుడు డౌన్లోడ్ చేసుకోవాలని, యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్లు తక్షణ సహాయ అందిస్తాయని తెలియజేశారు. ఆపద సమయంలో శక్తియాప్ ద్వారా పోలీస్ సహాయాన్ని 10 నిమిషాల వ్యవధిలో పొందవచ్చునని వివరించారు. మహిళా రక్షణ చట్టాలతో పాటు, పోక్సో చట్టం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు పాల్గొన్నారు.

## రబి సీజన్ కు ప్రైవేట్ దుకాణాల్లో యూరియా సిద్ధం

**- మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు**



**రావికమతం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఈ రబీ సీజన్ కు సాగులో ఉన్న పంటలకు ప్రైవేటు దుకాణంలో యూరియా సిద్ధంగా ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు సోమవారం తెలిపారు. రవి సీజన్లో మండలంలో తక్కువ విస్తీర్ణంలో సాగు అవుతున్నందున ప్రస్తుతం ప్రైవేటు దుకాణాల్లో ఉన్న 31.45 మెట్రిక్ టన్నుల యూరియా సరిపోతుందని ఆయన చెప్పారు ప్రభుత్వం నిర్ణయించిన 45 కిలోల యూరియా బస్తా 266.70 పైసలకు ప్రైవేట్ దుకాణాల్లో కూడా విక్రయిస్తారని ఆయన తెలిపారు. అధికంగా ధరలో డిమాండ్ చేసిన చేసిన యెడల తనకు ఫిర్యాదు చేయాలన్నారు రావికంధం శ్రీనివాస పెర్టిలైజర్స్ ఈశ్వర జనరల్ స్టోర్స్ లో యూరియా సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు

## అధిక ధరలకు ఎరువుల అమ్మితే చర్యలు



**జలుమూరు, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** చల్లవానిపేట మన గ్రోమోర్ షాపులో ఉన్న స్టాకు రిజిస్టర్ను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ సోమవారం పరిశీలించారు. షాపులో ఉన్న స్టాకుకు, రికార్డులకు సరిపోయినట్లు తెలిపారు. షాపు యాజమానులు అధిక ధరలకు ఎరువులు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఏవో రవికుమార్ మాట్లాడుతూ రబీ కాలములో ఆర్ఎస్కేలు ద్వారా 170 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ షాపులు ద్వారా 250 మెట్రిక్ టన్నులు ఎరువులు రైతులకు అందజేసినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన అంత ఎరువులు నిల్వ ఉన్నట్లు, ఎరువులు విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన పడవలసిన పనిలేదని ఏవో తెలిపారు.ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ యాజమాన్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**- పశువైద్యాధికారి కిరణ్ కుమార్**



**కోటబొమ్మాళి, డిసెంబరు 29, మేజర్‌న్యూస్:** రిలయెన్స్ ఫౌండేషన్ సౌజన్యముతో తిలారు పశు వైద్యాధికారి అధ్యక్షతన డా.కిరణ్ కుమార్ లఖినేని ఆధ్వర్యంలో మండలంలో చలమయ్యపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా 18 దూడలకు నట్టల నివారణ మందులు, 26 పశువులలో గర్భకోశవ్యాధులకు చికిత్సను అందించడం జరిగినది. 28 గొర్రెలు, మేకలకు నట్టల మందులు ఇవ్వడం జరిగినది, అలాగే 68 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. డా.కిరణ్ కుమార్ పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లేగ దూడలు పెంపకం వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులుగా ఎదిగే పద్ధతిని వివరించారు. చూడి పశువుల యాజమాన్యంలో, పునరుత్పత్తిలో పశుగ్రాసాలు ప్రాముఖ్యత, సకాలంలో వ్యాధి నివారణ టీకాలు , నట్టల నివారణ మందులు వేసుకోవాలని తెలియజేశారు. అలాగే శీతాకాలంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్మ వ్యాధి , అంటువ్యాధులు వ్యాప్తి కాకుండా పాడి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. తక్కువ ఖర్చుతో పాడి పశువుల పెంపకం సంబంధిత సూచనలు, మెలకువలు, సలహాలు ఇచ్చారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు.. రైతు సంచార పశువైద్యం కూడా అందుబాటులో ఉందని, దీనికోసం టోల్ ఫ్రీ నెంబర్ 1962 కి సంబంధిత సమయములోనే సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమమునకు పశువైద్య సిబ్బంది సత్యనారాయణ, రిలయన్స్ ఫౌండేషన్ నుంచి ప్రతినిధులు జి. తిరుమలరావు, బి. లక్ష్మణరావులు, పాడి రైతులు మొదలగు పాల్గొన్నారు.

## పాఠశాలలను పరిశీలించిన ఎంఈవోలు...




**నరసన్నపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాడ దాలినాయుడు, మండలంలోని పలు పాఠశాలలను పరిశీలించారు. సుందరాపురం, బాడం ఉన్నత పాఠశాలలను పరిశీలించి 10వ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక అమలు తీరును సమీక్షించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. గోనపపేట తెలగ వలస, పారసెల్లి, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఎఫ్ ఎల్ ఎన్ అమలతీరును సమీక్షించారు. విద్యార్థులందరికీ చదవడం రాయడం తప్పనిసరిగా రావాలని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల రికార్డులను మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివారు ప్రాంత భూములకు నీరందించిన

**– రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస శాసన సభ్యులు గౌతు శిరీష**

**– జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతు సంఘాలు**



**శ్రీకాకుళం, డిసెంబర్ 29 , మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో వంశధార కాలువ ద్వారా శివారు ప్రాంతాలకు సాగునీరు అందించినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక శాసన సభ్యులు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లకు సాగునీటి సంఘాల అధ్యక్షులు నిరంజన్ సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. పలాస నియోజక వర్గంలో వంశధార కాలువ ద్వారా గతంలో శివారు ప్రాంతాలకు సాగునీరు అందక పంటలు పండేవి కాదని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు, స్థానిక శాసన సభ్యులు గౌతు శిరీష చొరవతో శివారు ప్రాంతాలకు సాగునీరు పంట భూములకు చేరి పంటలు బాగా పండినట్లు సాగునీటి సంఘాల అధ్యక్షులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ సమయ స్ఫూర్తితో ఎప్పటికప్పుడు నీటి పారుదల శాఖ అధికారులు మాట్లాడి కాలువ పనులు సకాలంలో పూర్తి చేసి సాగునీరు పంట పొలాలకు సాగునీరు అందించినందుకు జిల్లా కలెక్టర్ సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు నగరనపల్లి, కవిటి, లక్ష్మీపురం, మర్రిపాడు, తదితర చెందిన సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ యేడాది పంటలు బాగా పండినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## గ్యాస్ కనెక్షన్లు సద్వినియోగం పరుచుకోండి



**చోడవరం( రావికమతం), డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మహిళల ఆరోగ్యంలో వంట గ్యాస్ కనెక్షన్లు కీలక పాత్ర పోషిస్తాయని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు తెలిపారు. చోడవరం మండలానికి పి ఎం ఉజ్వల పథకంలో చోడవరం మండలానికి మంజూరైన 40 వంటగ్యాస్ కనెక్షన్ లను సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఆటు కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్ తోపాటు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.

## సాంఘిక శాస్త్ర విద్యా,వైజ్ఞానిక సదస్సు ను జయప్రదం చేయండి

**– సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ పిలుపు**




**శ్రీకాకుళం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** జనవరి 4న శ్రీకాకుళం లో జరగబోయే సాంఘిక శాస్త్ర విద్యా,వైజ్ఞానిక సదస్సు ను జయప్రదం చేయాలని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వర రావు పిలుపు నిచ్చారు.ఫోరమ్ జిల్లా కార్యవర్గ సమావేశం అధ్యక్షులు తులగాపు కేశవ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఫోరమ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఈ సదస్సు నందు పదవ తరగతి మెటీరియల్, క్యాలెండర్ ఆవిష్కరణ తో పాటు సాంఘిక శాస్త్ర జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహణ, సాంఘిక శాస్త్ర నమూనాల ప్రదర్శన, సిక్కోలు సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించే ఛాయా చిత్ర ప్రదర్శన, వివిధ దేశాల కరెన్సీ, నాణేల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఫోరమ్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు మక్కా శ్రీనివాసరావు, ఎల్.గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సదస్సు కు ముఖ్య అతిధి గా జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు, గౌరవ అతిథులుగా గా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలి నాయుడు, సమగ్ర శిక్షా ఎ.పి.సి. పి.వేణుగోపాల్, ఉప విద్యా శాఖాధికారులు ఆర్.విజయ కుమారి, పి. విలియమ్, అసిస్టెంట్ పరీక్షల కమీషనర్ జి.చంద్రభూషణ్, జిల్లా పరీక్షల విభాగం చైర్మన్ ఏ.సంజీవ రావు, ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షులు వి.సత్యనారాయణ, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి జి.రాజేంద్ర ప్రసాద్ పాల్గొంటారని అన్నారు.ఫోరమ్ ప్రతినిధులు అన్నాజీ రావు, రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు ప్రోత్సాహక నగదు బహుమతులను కరిమి రాజేశ్వర రావు తన తల్లిదండ్రులు రాజులు,సావిత్రమ్మ జ్ఞాపకార్థం , సాంఘిక శాస్త్ర ఎగ్జిబిషన్ విజేతలకు నగదు బహుమతులు సి. హెచ్.సుబ్బలక్ష్మి అందజేస్తారని తెలియజేశారు. ఈ సమావేశం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ నాయకులు కరిమి రాజేశ్వర రావు, తు కేశవ రావు, బాడాన రాజు,మక్కా శ్రీనివాస రావు,ఎల్.గుణ శేఖర్, ఆర్.అన్నాజీ రావు, కె.రామ కృష్ణ, సుబ్బలక్ష్మి, మూర్తి, ఎమ్.లక్ష్మణ రావు, సుబ్రహ్మణ్యం , చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు 9 మంది ఎంపిక



**కోటబొమ్మాళి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కోటబొమ్మాళికి చెందిన గౌతం మార్షల్ ఆర్ట్స్ కోచ్ సామ గౌతమ్ కుమార్ తెలిపారు. వీరు జనవరి 29, 2026 తేదీన ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరగనున్న ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. శ్రీకాకుళం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వేదికగా సోమవారం జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్ పెన్ కాక్ సిలాట్ పోటీల్లో తమ విద్యార్థులు 23 మంది పాల్గొనగా వివిధ విభాగాల్లో 31 పథకాలు సాధించారని, ఇందులో తొమ్మిది మంది స్వర్ణ పతకాలు సాధించి జాతీయ స్థాయికి అర్హత సాధించారని చెప్పారు. ఇందులో కోటబొమ్మాళికి చెందిన ఆట్ల కార్తికేయ, ఆట్ల జస్విన్, ఉప్పరపేటకు చెందిన చెన్నం శెట్టి శివ బాలాజీ, చెన్నం శెట్టి దీపికలు ఒక్కొక్కరు ఒక్కో స్వర్ణంతో పాటు రజత పథకాలు సాధించారని తెలిపారు.

## తెలుగు మహాసభల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ




**శ్రీకాకుళం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** అమరావతిలో జనవరి 3, 4, 5 తేదీల్లో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల గోడపత్రికను శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగే ఈ మహాసభల ఆహ్వాన పత్రికను 'చిక్కోలు యువ సాహితి' ప్రతినిధులు మరియు ఇతర సాహితీవేత్తలు కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్ జిల్లా ప్రతినిధి రవికుమార్ సారధ్యం వహించగా, చిక్కోలు యువ సాహితి అధ్యక్షులు డాక్టర్ పెద్దింటి ముకుందరావు, ప్రధాన కార్యదర్శి నీలం గేదల, ఆర్.ఢిల్లేశ్వరరావు,రాష్ట్ర మీడియా ప్రతినిధి జంధ్యాల శరత్ బాబు,గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శంకరరావు,రెడ్‌క్రాస్ ప్రతినిధి డేవిడ్,యువ రచయితల వేదిక ప్రతినిధి టి. ఏ యర్రమ్మ, కుప్పిలి వెంకటరమణ, కర్నేన జనార్ధనరావు ముఖ్యభూమికి పోషించారు. జిల్లాలోని కవులు కళాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జైలులో వివక్షకు తావుండకూడదు

**– అంపోలు జిల్లా జైలును తనిఖీ చేసిన జిల్లా జడ్జి, కలెక్టర్**

**– ఖైదీల సమస్యలు, చట్టపరమైన సాయంపై ఆరా**



**గార, డిసెంబరు 29, మేజర్‌న్యూస్:** జైళ్లలో కుల వివక్ష లేదా మరే ఇతర వివక్షాపూరిత పద్ధతులకు తావుండకూడదని, ఖైదీలందరూ సద్బుద్ధితో మెలిగి సామాజిక పౌరులుగా ఎదగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జూనైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. సోమవారం అంపోలులోని జిల్లా జైలును 'బోర్డ్ ఆఫ్ విజిటర్స్' సభ్యులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి తదితరులు జడ్జి వెంట ఉన్నారు. 2023 జైలు మాన్యువల్‌లో నిర్దేశించిన నిబంధనల ప్రకారం జైలులోని రికార్డులను అధికారులు పరిశీలించారు. ముఖ్యంగా విచారణకు హాజరుపరచని ఖైదీల వివరాలను, గరిష్ట శిక్షా కాలంలో సగం లేదా మూడింట ఒక వంతు పూర్తి చేసుకున్న అండర్ ట్రయల్ ఖైదీల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగినంత న్యాయ ప్రాతినిధ్యం లేని ఖైదీలకు తక్షణమే చట్టపరమైన జోక్యం అంటే బెయిల్ దరఖాస్తులు, ఇతర ఉపశమనాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జైలులో పని చేస్తున్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల పనితీరును జడ్జి సమీక్షించారు. రిజిస్టర్లు, కేసుల రికార్డుల నిర్వహణను తనిఖీ చేయడంతో పాటు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు క్రమం తప్పకుండా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్, జైలు సూపరింటెండెంట్, ఆర్ అండ్ బి అధికారులు, జిల్లా విద్యాశాఖాధికారి, సాంఘిక సంక్షేమ శాఖాధికారి, ఉపాధి, వ్యవసాయ, పారిశ్రామిక శాఖల అధికారులు పాల్గొన్నారు.